నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం4, మార్చి 2024 | 16 పేజీలు


## ప్రజలకు ఇచ్చిన హామీలను 90రోజుల్లోనే అమలు చేశాం

రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



16లో...

# ఈకేవైసీతో.. గందరగోళం

- సమస్య పరిష్కారానికి ప్రయత్నించని అధికార యంత్రాంగం



ఈకేవైసీ సహకరించక వృద్ధులు...చేయిస్తే నూతన కార్డు రాదనే అయోమయంలో యువకులు

రేషన్ పంపిణీలో అమలు చేస్తున్న కేవైసీ విధానం ఎక్కడ ..?

ఉమ్మడి జిల్లాలో నేటికీ ఈకేవైసీ కాని లబ్ధిదారులు 27.07శాతం

అత్యధికంగా ఏఎఫ్ఎస్‌సీ కార్డు లబ్ధిదారులే ఈకేవైసీ పెండింగ్

ప్రస్తుతం ఈకేవైసీ విధానం నడుస్తుందా... ఆగిందా.?

**నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్‌కార్డును ప్రమాణికంగా చేస్తూ అమలు చేస్తామని ప్రకటించడంతో మరొకసారి రేషన్‌కార్డు ప్రాముఖ్యత అమాంతం పెరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో రేషన్‌కార్డులు కేవలం నిత్యావసర వస్తువులను పొందుటకే అమలు చేయగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు పథకాల అమలుకు రేషన్‌కార్డు అనుసంధానం చేసింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న అర్హత కలిగిన ప్రతి కుటుంబం రేషన్‌కార్డు పట్ల ఆసక్తి పెరిగింది.

2వ పేజీలో...

- విధి విధానాలు ఖరారు చేయనున్న అధికారులు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1268 ఉపాధ్యాయ పోస్టులు
- 11 కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహణ



# నేటి నుండి ధరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి గాను ఫిబ్రవరి 29న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 11062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో నిరుద్యోగులు, ఉపాధ్యాయ పోస్టుల ధరఖాస్తులకు సిద్ధం అవుతున్నారు. నేటి నుండి ఏప్రిల్ 02 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను స్వీకరించనున్నారు. ఒక్కొక్కరూ రూ.1000 చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ 6న ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తిరిగి ధరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తవారు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.



2 లో..



## పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో ఆనందం చూస్తున్నాం

నల్గొండ పర్యటనతో కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ అర్బన్, మార్చి3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ గృహజ్యోతి ఫేమస్ కేసీఆర్ 24గంటల కరెంట్ బోగస్ అని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నల్గొండలో పర్యటించిన మంత్రి ముఖాముఖి నిర్వహించారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఇంటిని నిర్మించి పేదలకు పంచలేదని, ఒక్క రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీకార్డు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4 గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, మరో వారంలో ఐదు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే 25వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని, గ్రూప్-1 నోటిఫికేషన్, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేశామన్నారు.

2వ పేజీలో...

## జిల్లాలో పల్స్‌పోలియో విజయవంతం

90 శాతం పోలియో చుక్కల నమోదు



2లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. 0 - 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ మేరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 90 శాతం పోలియో చుక్కలు నమోదైందని అధికారులు తెలిపారు.

# నేటి నుండి ధరఖాస్తుల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

గత నోటిపికేషన్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 503 పోస్టులు మాత్రమే భర్తీకి నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో మాత్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1268 పోస్టులు భర్తీ చేయనున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌తో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 765 ఉపాధ్యాయ పోస్టులు పెరిగాయి. దీంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోస్టులు పెరగడంతో తమకు ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో స్కూల్ అసిస్టెంట్‌లు 86, భాషా పండితులు 23, పీఈటీలు 5, ఎస్‌జీటీలు 224, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్‌ఏ 11, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్‌జీటీ 37 మొత్తంగా 386 పోస్టులు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భట్టి చేయనున్నారు. నల్గొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్‌లు 128, భాషా పండితులు 28, పీఈటీలు 6, ఎస్‌జీటీలు 383, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్‌ఏ 13, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్‌జీటీ 47 మొత్తంగా 605 ఉపాధ్యాయ పోస్టులు నల్గొండ జిల్లా వ్యాప్తంగా భర్తీ చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 84 స్కూల్ అసిస్టెంట్‌లు, భాషా పండితులు 21, పీఈటీలు 2, ఎస్‌జీటీలు 137, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్‌ఏ 10, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్‌జీటీ 23, మొత్తం 277 పోస్టులు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా భర్తీ చేయనున్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో ఈ సారి స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఎడ్యుకేటర్ కింద స్కూల్ అసిస్టెంట్‌లు, ఎస్‌జీటీలు 141 పోస్టులు భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మెగా డీఎస్సీలో 765 పోస్టులు పెరగడంతో మరికొంత మందికి ఉపాధ్యాయ పోస్టులు దక్కే అవకాశం ఉంది. 1268 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్, భాషా పండితులు, ఎస్‌జీటీ, పీఈటీలు, స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో గత నోటిఫికేషన్‌లో 219 పోస్టులు ప్రకటించగా మెగా డీఎస్సీలో 605 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. సూర్యాపేట జిల్లాలో గత నోటిఫికేషన్‌లో 186 పోస్టులు ఉండగా ఈ నోటిఫికేషన్‌లో 386 పోస్టులు భర్తీ చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత నోటిఫికేషన్ 99 పోస్టులు ఉండగా, మెగా నోటిఫికేషన్ 277 పోస్టులు భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నేటి నుండి ధరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. నేడు విధివిధానాలు పరీక్ష తేదీలు ప్రకటించనున్న నేపథ్యంలో నిరుద్యోగులు కోటింగ్ సెంటర్‌ల బాట పట్టారు. కోచింగ్‌లకు వెళ్ళలేని నిరుద్యోగులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇండ్ల వద్దనే కూర్చోని ఉద్యోగాన్ని సంపాదించాలనే లక్ష్యంతో కష్టపడి చదువుతున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో పోస్టులు సంఖ్య పెరగడంతో రెట్టింపు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. డబ్బుకు వెనకాడకుండా పలువురు అభ్యర్ధులు కోచింగ్‌లకు వెళ్తున్నారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో నిరుద్యోగులు చదువుపై దృష్టి సారించారు.

## పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో ఆనందం చూస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

200లోపు యూనిట్లు వాడుకునే పేదలందరికి జీరో బిల్లులు ఇచ్చి మా పరిపాలన సమర్ధతను నిరూపించుకున్నామని మంత్రి చెప్పారు. రాబోయే రెండేండ్లలో ఎస్‌ఎల్బీసిని పూర్తి చేసి నల్గొండ జిల్లాకు త్రాగు,సాగునీటి కష్టాలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు నల్గొండ పట్టణంలోని మాన్యం చెల్క, హైదర్‌ఖాన్‌గూడా, రహమత్‌నగర్‌లో జీరో విద్యుత్తు బిల్లుల వినయోగదారుల ఇంటికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన లబ్దిదారులు గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఏకరవు పెట్టారు.గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్తు,బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. గృహజ్యోతి లబ్దిదారులైన వి.కోటమ్మ, షబానాలను, ఇంతకు ముందు కరెంటు బిల్లు ఎంత వచ్చేదని మంత్రి కోమటిరెడ్డి అడగ్గా తాము రూ.700 నుంచి రూ.1000 రూపాయల దాక కరెంటు బిల్లులు చెల్లించేవారమని ఇపుడు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేకపోవడం సంతోషం కలిగిస్తుందని మంత్రికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూస్తున్నామని లబ్దిదారులు తమ సంబరాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ అని వర్గాల ప్రజలకు అండగా



ఉంటుందని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 200యూనిట్లలోపు వాడుకుంటున్న అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లులు మాఫీ చేశామని, 500 రూపాయలకు ఎల్పీజి సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపాదికన చేపట్టనున్నామని ఆయన తెలిపారు. సొంత స్థలం ఉన్న అర్హులకు 5లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాం. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే మామిళ్లగూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి ఐదు వేల ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. కనగల్ మండలంలో నిర్వహించిన సమావేశంలో మీరు పండగలకు, పెండ్లిళ్లకు పోయినపుడు బస్సులో టికెట్ తీసుకుంటున్నారా అని మహిళల్ని అడగ్గా లేదని వారు బదులిచ్చారు. రాష్ట్రంలో మహిళలంతా ఎలాంటి చార్జీలు చెల్లించకుండా ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్నారని ఉచిత విద్యుత్తు ద్వారా ఇంటి ఖర్చుల భారాన్ని తగ్గించామని, రూ.500గ్యాస్ సిలిండర్ ఫథకం ద్వారా వంటింటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పంచుకుంటుందని మంత్రి తెలిపారు. నెలల్లో మాన్యంచెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు.చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని చేర్చుతామని తెల్చి చెప్పారు. ప్రతిపక్షాలకు ఇవేమి మింగుడు పడటం లేదని, లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అందించే ఉచిత విద్యుత్తు వెలుగుల్లోని ఆత్మీయతను ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని ఆయన తెల్చి చెప్పారు. రాబోయే ఇరవై యేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉంటుందని అన్నారు. అంతకు ముందు నల్గొండలోని ఆర్యసమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని సమాజ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి నల్గొండ జెడ్పిటిసిలు పాశం రామ్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈకేవైసీతో గందరగోళం

మొదటి పేజీ తరువాయి

అయితే భారతదేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి రేషన్‌కార్డులోని లబ్ధిదారుడు ఈకేవైసీ ద్వారా ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడి సుమారు ఆరు నెలలు కావస్తుంది. అయితే ఈకేవైసీ విధానాన్ని చివరి అవకాశంగా జనవరి 31 తేదీలు ప్రకటించగా అప్పటికి అనేకమంది లబ్ధిదారులు పెండింగ్‌లో ఉన్నారని ఇటు లబ్ధిదారుల నుండి అటు రాష్ట్ర ప్రభుత్వం నుండి విన్నపం చేసుకోవడంతో 29 ఫిబ్రవరి 2024 వరకు పూర్తి స్థాయిలో ఈకేవైసీ పూర్తి చేయాలని ఇదే చివరి అవకాశం అని తెలియజేసింది. నేటికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఫిబ్రవరి చివరి నాటికి 73.27 శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తి అయ్యింది. ఇంకా 26.73 శాతం లబ్ధిదారులు పెండింగ్‌లో ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నల్గొండలో 4,66,179 రేషన్‌కార్డులకు గాను,13,93,636 మంది లబ్ధిదారులు కలిగి ఉండగా వీరిలో 10,21,249 లబ్ధిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారు. దీనిని బట్టి జిల్లాలో 73.28 శాతం పూర్తి అయ్యి 26.72 శాతం పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా సూర్యపేట జిల్లాలో 3,24,194 రేషన్‌కార్డులకు గాను 9,31,825 మంది లబ్ధిదారులు కలిగి ఉన్నారు. వీరిలో 6,79.452 మంది లబ్ధిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉన్నారు. కాగా .. ఇంకాను 2.52,375 మంది లబ్ధిదారులు పెండింగ్‌లో ఉండి జిల్లా వ్యాప్తంగా 72.92 శాతం మేరకు ఈకేవైసీ పూర్తి కాగా 27.08 శాతం పెండింగ్‌లో ఉన్నారు. అదే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,841 రేషన్‌కార్డులకు గాను 6,60,076 మంది లబ్ధిదారులు కలిగి ఉన్నారు. వీరిలో 4,79,292 మంది లబ్ధిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉన్నారు. కాగా .. ఇంకాను 1.80,784 మంది లబ్ధిదారులు పెండింగ్‌లో ఉండి జిల్లా వ్యాప్తంగా 72.61 శాతం మేరకు ఈకేవైసీ పూర్తి కాగా 27.39 శాతం పెండింగ్‌లో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుకు ఈకేవైసీ తప్పనిసరి అని పలు దఫాలుగా అవకాశాలు కల్పిస్తూ ప్రచారం చేస్తున్న ఇంకా 26.73 శాతం రాష్ట్ర వ్యాప్తంగా ఎందుకు ఈకేవైసీ చేయించుకోవడం లేదు అనే కోణంలో ఏ ఒక్క అధికారి ఆలోచించిన దాఖలాలు కనపడడం లేదు. కేం ద్ర ప్రభుత్వం ఈకేవైసీ అనుసంధానాన్ని ఫిబ్రవరి 29,2024చివరగా ప్రకటించిన నేటికి కొనసాగుతుందా నిలుపుదలా చేశారా అనుమానాలు లబ్ధిదారుల్లో రేకితిస్తున్నాయి... దీనిపై ప్రభాతవార్త క్షేత్రస్థాయిలో పరిశీలించగా .. అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి...

### –రేషన్ పంపిణీలో అమలు చేస్తున్న కేవైసీ విధానం ఎక్కడ ..?

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రేషన్ షాపుల్లో ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రతిఒక్క కార్డు దారుడు స్వయంగా చౌకదుకాణాలకు వెళ్ళి ఆన్‌లైన్ మిషన్‌లో వేలిముద్ర వేసి నిత్యావసర వస్తువులు పొందే విధంగా ఆచరణలోకి తెచ్చారు. ఇట్టి ఆచరణలో అనేక సమస్యలు వెల్లువెత్తడంతో పలు దఫాలుగా సమస్యల పరిష్కారం దశలో ఆన్‌లైన్ విధానంలో మార్పులు చేర్పులు చేస్తూ వచ్చారు. ముఖ్యంగా వృద్ధులకు, గృహిణిలకు, చిన్నపిల్లలకు వేలిముద్ర పడక నిత్యావసర వస్తువులు పొందలేకపోతున్నామని తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు ధరఖాస్తుల వెల్లవ రావడంతో వేలిముద్రతో పాటు ఐరీస్ విధానం ద్వారా సమస్యకు కొంత పరిష్కారం చూపించారు. అయినప్పటికి ఎక్కువశాతం వృద్ధులలో వ్రేళ్ళపై ఉండే రేఖలు అరిగిపోవడం, కంటిలో రెటినా దెబ్బతినడం వల్ల ఈ రెండు విధానాలు పనిచేయక నిత్యావసర వస్తువులు నష్టపోతున్నామని, వయస్సు రీత్యా నిత్యావసర వస్తువులు తీసుకురాలేకపోతున్నామని, మాకు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గం చూపమని వేడుకున్నారు. దీనిపై సమాలోచించిన ప్రభుత్వం ఇటువంటి సమస్యలు ఉన్న వృద్ధులను వారి యొక్క ఫోన్ నెంబర్‌ను ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని సూచించింది. దాంతో లబ్ధిదారులు కుటుంబంలో ఒకరు, ఇద్దరు వారి యొక్క ఫోన్ నెంబర్‌లను ఆధార్‌కు అనుసంధానం చేసుకున్నారు. అప్పటి నుండి కార్డులో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు ఉన్న వారు ఓటీపీ విధానం ద్వారా నిత్యావసర వస్తువులు తీసుకుంటున్నారు. ఓటీపీల ద్వారా లబ్ధిదారులను ఆధార్‌కు అనుసంధానం చేసే కేవైసీ విధానాన్ని పూర్తిగా నిలిపివేసి కేవలం ఈకేవైసీ విధానాన్ని మాత్రమే అమలు చేయడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లబ్ధిదారులను ఇరుకులు, పరుగులు పెట్టించి ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింకప్ చేయించి కేవైసీ విధానాన్ని అమలు చేయకపోవడంపై అధికారులను లబ్ధిదారులు నిలదీస్తున్నారు.

### –ఈకేవైసీ సహకరించక వృద్ధులు... చేయిస్తే నూతన కార్డు రాదనే అయోమయంలో యువకులు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఈకేవైసీ విధానం అనేకమంది వృద్దులకు గుదిబండగా మారింది. ఈకేవైసీ విధానం ప్రకారం లబ్ధిదారుడు నేరుగా చౌకదుకాణాలలోకి వెళ్ళి అక్కడ ఉన్న ఈ పాస్ మిషన్‌లలో తన థంబ్ ఇంప్రెషన్ కానీ, ఐరీస్ కానీ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అనేకమంది వృద్ధులు, పిల్లలకు ఈ రెండు విధానాలు ఈకేవైసీకి సహకరించకపోవడంతో ఏమీ చేయాలో అర్థం కాక, ఎవరికి చెప్పాలో తెలియక ఇటు చౌకదుకాణ డీలర్‌ల వద్ద వాపోతున్నారు. దీనిపై ఇటు డీలర్‌ల వద్ద కానీ, అటు రెవెన్యూ, సివిల్‌సప్లై అధికారుల వద్ద కానీ సరైన సమాచారం లేకపోవడంతో దాటవేసే దోరణిలో ఉన్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా అనేకమంది యువకులు, యువతులు వివాహాలు జరిగి తల్లిదండ్రుల నుండి వేరు పడి ఉంటున్నప్పటికి కొత్త రేషన్‌కార్డు కొరకు మీ సేవల ద్వారా ధరఖాస్తు చేసుకుని ఉన్న వారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 50వేలు పైబడి ఉంటారని అదికారులు తెలియజేస్తున్నారు. కానీ నేటి వరకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ప్రస్తుతం వారి యొక్క పేర్లు తల్లిదండ్రుల కార్డుల్లో పేర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం తమ తమ తల్లిదండ్రుల కార్డుల్లో ఉన్న పేరుతో ఈకేవైసీ చేపిస్తే కొత్త కార్డు రాదనే అనుమానంతో అనేకమంది యువత నేటికి ఈకేవైసీ చేయించుటకు మొగ్గు చూపడం లేదని సమాచారం. ఇటు వృద్ధులు ఈకేవైసీ సహకరించక ... యువత ఈకేవైసీ చేయిస్తే నూతన కార్డు రాదనే గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# జిల్లాలో పల్స్‌పోలియో విజయవంతం

జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఒక జనరల్ ఆసుపత్రి, ఒక ఏరియా ఆసుపత్రి ఉన్నాయి. 591 బూత్‌ల పరిధిలో పోలియో చుక్కలు వేశారు. జిల్లా వ్యాప్తంగా 2364 మంది సిబ్బందిని నియమించి 90 శాతం పోలియో చుక్కల నమోదు పూర్తి చేశామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.కోటాచలం తెలిపారు. 27 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 4,5న ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నారు. జిల్లాలో 5 సంవత్సరాలలోపు పిల్లలు 92,962 మంది ఉన్నారని, ఆదివారం 90 శాతం పోలియో చుక్కలు వేశామని తెలిపారు. పిల్లలకు అంగవైకల్యం రాకుండా పోలియో చుక్కలు ఎంతగానో తోడ్పతాయి. బస్టాండ్‌లు, ప్రధాన కూడల్లు, అంగన్‌వాడీ కేంద్రాలలో నది పరివాహక ప్రాంతాలు ఇంటింటి సర్వే ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు డా.కోటాచలం తెలిపారు. వలస కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా వారు ఉంటున్న ప్రదేశాలకు వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నారు. పల్స్‌పోలియో విజయవంతానికి జిల్లా మండల స్థాయిల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో సహకరించారు. అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలను వేయడంలో అధికారులు సఫలీకృతం అయ్యారు. గత కొద్ది రోజులుగా విసృతంగా ప్రచారం నిర్వహిస్తూ కార్యక్రమ విజయవంతానికి వైద్యాధికారులు నిరంతరం కృషి చేశారు. పోలియో రహిత సమాజాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.

# పోలియో రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

: మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త

పోలియో రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమన్ని ఆదివారం స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్, స్థానిక ఆర్టీసి బస్టాండ్‌ల వద్ద దివీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోలియో చుక్కల పంపిణీ కార్య క్రమాన్ని సున్నా నుంచి ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో రహిత సమాజ స్థాపన కోసం పాటు పడాలన్నారు. అదే విధంగా పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని దివీస్ యాజమాన్యం సహకారంతో వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. సోమ, మంగళవారాలు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు వేయనున్నారు. మొదటి రోజు మండల వ్యాప్తంగా 5746 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని నిర్ణయించుకోగా, 5614 మంది 97 శాతం పోలియో చుక్కలు వేయించడం జరిగిందని చౌటుప్పల్ పిహెచ్‌సి వైద్యాధికారి డా॥కాటం రాజు తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ బాబా షరీఫ్, డా॥సుమన్ కల్యాణ్, ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, హెచ్ఇఒ సత్యనారాయణ, ఇస్తారి, వైద్య సిబ్బంది శశికళ, జాన్సీ, సౌజన్య, పారిజాత, శ్రీనివాస్, ఉమారాణి, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్, ఆశా వర్కర్లు,



అంగన్‌వాడి టీచర్లు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

**లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో..**

చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసి మెంబర్ గోశిక కరుణాకర్, క్లబ్ అధయ క్షులు కటకం ప్రశాంత్, ఉపాధ్యక్షులు అతహార్ పాషా, సభ్యులు కాంశెట్టి చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులున్నారు.

**దండుమల్కాపురంలో..**

మండలంలోని దండుమల్కాపురం గ్రామంలోని సబ్ సెంటర్‌లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాస్‌రావు ఆదివారం ప్రారంభించి పోలియో చుక్కలు వేశారు. ఈ కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ నాగరాజు సందర్శించగా, కార్యక్రమంలో ఎఎన్ఎం దేవిక, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

## 6572 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 3:



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి అనుముల మండలంలోని 7823 మంది చిన్నారులకు గాను 6572 మంది 0-5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు 52 బూతులలో పోలియో చుక్కలను వేసినట్లు హాలియా పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఉమ్మడి అనుముల మండలంలో 85 శాతంగా పల్స్ పోలియో నమోదు అయిందని, ఇంకా 15 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందని మరో రెండు రోజులు కూడా ప్రతి ఇంటికి వచ్చి విచారణ చేసి పోలియో చుక్కలు వేస్తామని అవగాహనతో ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయా పోలింగ్ బూతుల్లో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, కొండూరు వెంకటేశ్వర్లు, మంచుకొండ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో మోతీలాల్, పీహెచ్ఎన్ లూత్రి మేరీ, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు సైదులు, దయాసాగర్, లకుపతి, జావిద్, ఎఎన్ఎమ్‌లు, అశావర్కర్లు , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామ శివారులో జిర్కపల్లి-చిన్నకొండూరు రోడ్డులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మసీదూగూడెంకు చెందిన గోరెమియా(24) మండలంలోని ఎస్.లింగోటంలో రాయిపని చేస్తూ జీవనం సాగించేవాడు. రోజు మాదిరిగానే శనివారం పనులకు వెల్లిన గోరెమియా సాయంత్రం ఇంటికి రావడం లేటు కావడంతో ఇంటి నుంచి భార్య ఫోన్ చేశారు. వస్తున్నాను అంటూ జవాబు ఇచ్చాడు. రాత్రి పొద్దు పోయేంత వరకు ఇంటికి రాలేదు. చిన్నకొండూరు దాటిన తర్వాత జిర్కపల్లి రోడ్డులో ఇటుకబట్టీల సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వస్తున్న మృతుడు రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ పొలంలో పడిపోయాడు. బైక్ పొలం గట్టు పక్కన పడిపోయింది. ప్రమాద సమయం తర్వాత అటుగా వెల్తున్న జిర్కపల్లికి చెందిన ఓ వ్యక్తికి రోడ్డులో పడిపోయిన సెల్‌ఫోన్ లభించడంతో అతడు ఫోన్ తీసుకుని ఇంటికి వెళ్లాడు. మృతుడు రాత్రి అయినా ఎంతకు ఇంటికి రాకపోవడంతో వరుసగా ఫోన్





చేస్తే స్పందన లేకపోయింది. రోడ్డులో పడిపోయిన ఫోన్ సైలెంట్‌లోకి వెల్లింది. ఆదివారం ఉదయం మృతుడి ఫోన్‌కు కుటుంబ సభ్యులు మరోసారి ఫోన్ చేయగా సెల్‌ఫోన్ ఇటుకబట్టీల సమీపంలో తనకు దొరికొందిని తెలిపారు. వెంటనే అక్కడికి వెళ్లి చేసే సరికి పొలంలో గాయాలతో పడిపోయి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. తలకు, చేతులకు బలమైన గాయాలు కావడం, తల పూర్తిగా మట్టిలో కూరుకపోవడంతో ప్రమాద స్థలంలోనే మృతి చెంది ఉన్నాడు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, భార్య ప్రస్తుతం నిండు గర్భిణీ కావడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నిరై విలపిస్తున్నారు. ఈ మేరకు మృతుడి తండ్రి గాలిబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

## గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రావుల సైదులు ఎన్నిక

గుర్రంపోడ్, మార్చి 03, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత అధ్యక్షులుగా రావుల సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు ఐతగోని వెంకటేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి దశరథ అధ్యక్షతన గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు రావుల సైదులు గౌడ్ (పుల్లయ్య) ఉపాధ్యక్షులుగా వడ్డగోని సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వడ్డగోని రాంబాబు గౌడ్, సభ్యులుగా రావుల శంకరయ్య, చామకూరి సత్తయ్య, సూర్య నరసింహా, చలమల్ల మనోహర్, రావుల యాదమ్మ, పందుల మూరాంతకాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## పేరూరు శివాయల చైర్మన్‌గా కొండారెడ్డి

– నేడు ప్రమాణస్వీకారం



**హాలియా, ప్రభాతవార్త. మార్చి 3:** అనుముల మండలం పేరూరు గ్రామం లోని శ్రీస్వయంభూ సోమేశ్వరాస్వమి అలయం నూతన చైర్మన్‌గా మదారి గూడెం గ్రామానికి చెందిన రిక్కల కొండారెడ్డిని నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రిక్కల కొండారెడ్డి చైర్మన్‌గా, ధర్మకర్తలుగా జెన్నబోయిన శ్రీనయ్య, దుండిగల పెదనర్సింహా, యడవల్లి సునీత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాండునాయక్, రాకేష్‌శర్మలను నియమిస్తున్నట్లు అలయ ఈవో వెంకటనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు పాలక మండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, టీపీసీసీ సెక్రటరీ కర్నాటి లింగారెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త చిట్టిపోలు యాదగిరి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ రిక్కల కొండారెడ్డి మాట్లాడుతూ మార్చి 8 నుంచి 10వ తేదీ వరకు 3 రోజుల పాటున శ్రీస్వయంభూ సోమేశ్వరస్వామి దేవస్తాన మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఈఉత్సవాలలలో కోలాట పోటీలు, మహా అన్నదానం, అర్కెస్ట్రా , కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణకు ఐఐహెచ్‌టి సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయం

: పిల్లలమర్రి శ్రీనివాస్




**చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజీ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులకు కాంగ్రెస పార్టీ సీనియర్ నాయకులు, డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చేనేత రంగం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి మరోసారి సాటుకుందన్నారు. గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేనేత రంగానికి ఒరిగిందేమి లేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి చేనేతలు అండగా ఉంటూ చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సమావేశంలో తడక కిరణ్‌కుమార్, గుర్రం వెంకటేశం, గోశిక రవీందర్ తదితరులున్నారు.

## టిజిటి హిందీ విభాగంలో నాలుగో ర్యాంక్ సాధించిన షేక్ ఫర్జానా

గుర్రంపోడ్, మార్చి 03, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల నడికుడ గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన షేక్ ఫర్జానా ఇంటర్ వరకు చదివించి వాళ్ళ నాన్నగారు పెళ్ళి చేశారు. ఆ తర్వాత తన భర్త అబ్దుల్ రహీం ఆమెకు చదువుపై ఆసక్తి ఉన్నదని తెలుసుకొని ప్రోత్సహించడం ద్వారా డిగ్రీ హెచ్‌పిటిఎంసిపి చదివించారు. మొదట నవోదయ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేరి ఆ తర్వాత మోడల్ స్కూల్ గెస్ట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తూ గురుకుల పరీక్ష కోసం కష్టపడి చదువుకొని నల్లగొండ జిల్లాలో టిజిటి హిందీ విభాగంలో జిల్లా నాల్గవ ర్యాంకు సాధించడం ద్వారా హర్షం వ్యక్తం చేశారు.

## మండలంలో పల్స్‌పోలియో విజయవంతం

**నడిగూడెం, మార్చి03, (ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. నడిగూడెం, రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో వైద్యసిబ్బంది ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 4,5వ తేదీలలో ఇంటింటికి పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించ



నున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని 26 కేంద్రాలలో పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డా.కళ్యాణ్‌చక్రవర్తి, వైద్యసిబ్బంది కళావతి, విజయ్‌కుమార్, మహేష్, కృష్ణమూర్తి, శైలజ, శ్రీదేవి, విజయ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి బిల్లు పథకం పట్ల హర్షం

**చిలుకూరు, (ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో గృహజ్యోతి బిల్లు పథకం ప్రారంభించడం పట్ల మండలంలోని రామాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నలపోతు సత్య నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయభారపు వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు భాస్కర్, విజయ్, షేక్ అన్న, వేమూరి శ్రీనివాస్, మీసాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రధానోత్సవం

**చిలుకూరు, (ప్రభాతవార్త :**



చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన కోలాట పోటీలలో పాల్గొన్న విజేతలకు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మూస్కుల వీరారెడ్డిలు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి శంకర్‌మాస్టర్ గ్రూప్ ఖమ్మం, ద్వితీయ బహుమతి చింటు గ్రూప్ ఖమ్మం, తృతీయ బహుమతి గోపి గ్రూప్ త్రిపురవరం, నవీన్ గ్రూప్ గరుడపల్లి, రాంబాబు గ్రూప్ లింగాల, సైదులు గ్రూపు గోండ్రియాల, సిపాయి గ్రూప్ దూదియాతండా, మణికంఠ గ్రూపులు బహుమతులు అందుకున్నారు.

## రత్నమాలకు సీపీయం ఘననివాళి

**మునగాల, (ప్రభాతవార్త:**



ఆదివారం మునగాల మండల కేంద్రంలో ఎల్.వి.ప్రసాద్ భార్య రత్నమాల వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మునగాల సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి గడ్డం వినోద్, మండల కమిటీ సభ్యులు దేశి రెడ్డి, స్టాలిన్ రెడ్డి, బోనాల మంగయ్య, సుంకర పిచ్చయ్య, బాలకృష్ణారెడ్డి, బుర్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**కోదాడ రూరల్,(ప్రభాతవార్త:**



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి ఐదు సంవత్స రాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అప్పుడు పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలన్నారు. పోలియో రహిత లక్ష్యం సాధించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మైస రమేష్, మున్సిపల్ మేనేజర్ రాబిన్, శానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, హెచ్ఈఓ సురేంద్ర, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శైలజ, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, మున్సిపల్ ఆర్పిలు పాల్గొన్నారు.

## త్రిమూర్తి శివ జయంతి మహోత్సవం

**కోదాడ రూరల్,(ప్రభాతవార్త:**



88వ త్రిమూర్తి శివ జయంతి మహోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఆదివారం బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కోదాడ ఆధ్వర్యంలో సర్వజనుల సుఖశాంతుల కోసం శాంతియాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట రత్నం బాబు, ప్రగతి నాగేశ్వరరావులు హాజరై ప్రారంభించారు. ఈ ర్యాలీ రామ్మూర్తి నగర్ నుండి బయలు దేరి కోదాడ పట్టణంలోని ప్రధాన రహ దారులపై నిర్వహించినట్లు స్థానిక బ్రహ్మకుమారిస్ సెంటర్ టీచర్ లక్ష్మీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి విశ్వవిద్యాల సభ్యులందరూ పాల్గొన్నారు.

## త్రిపురవరంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం

**అనంతగిరి ప్రభాతవార్త:**



త్రిపువరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మీప్రసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించి పోలియో నివారణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ చక్రవర్తి, కృష్ణమూర్తి, శైలజ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**నడిగూడెం, మార్చి03, (ప్రభాతవార్త :**

యాసంగి ధాన్యం చేతికి వచ్చే సమయం ఆసన్నమైనందున గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. సకాలంలో కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రప్పించే అవకాశం ఉంటుంది. అదును దాటిన తరువాత కేంద్రాలను ప్రారంభిస్తే ప్రయోజనం ఉండదని అంటున్నారు. మధ్యదళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంటుంది. ప్రతి ఏటా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలంటున్నారు. మరో 15 రోజులలో ధాన్యం చేతికి వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అందుకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ధరణి సమస్యలపై దరఖాస్తుల పరిశీలన

**నడిగూడెం, మార్చి03, (ప్రభాతవార్త :**

మండలంలో ధరణి సమస్యల్లో భాగంగా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుంది. ఈ నెల 1న మండలంలో దరఖాస్తుల పరిశీలనకు గాను మూడు బృందాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తులను తీసుకుని ఒకటి ఒకటిగా పరిశీలిస్తున్నారు. తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మూడు బృందాలు దరఖాస్తుల పరిశీలన కొనసాగిస్తున్నారు. ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తూ రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకుంటున్నారు. పట్టాభూమి ప్రభుత్వ భూమిగా చూపించడం, పట్టాదారు పాస్‌పుస్తకాల్లో పేర్లు తప్పుగా పడడం విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, సర్వే నెంబర్లు తప్పుగా నమోదు కావడం తదితర అర్జీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ నెల 9 వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కొనసాగించి పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు పరిష్కార మార్గం చూపనున్నారు.

## ఈ నెల 5న పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక

**నడిగూడెం, మార్చి03, (ప్రభాతవార్త :**

ఈ నెల 5న నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు చైర్మన్ పుట్టా రమేష్‌పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గినందున ఆయనను పదవి నుండి తొలగించారు. తిరిగి చైర్మన్ ఎన్నిక నిమిత్తం ఈ నెల 5న ఉదయం 11 గంటలకు పీఏసీఎస్ కార్యాలయంలో కార్యావర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. డైరెక్టర్లు అంతా సమావేశానికి హాజరు కావాలని పద్మ తెలిపారు.

## పల్స్‌పోలియోను ప్రారంభించిన ఎంపీపీ

**మునగాల, ప్రభాతవార్త :** పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ ఎల్కబిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. 0 -5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలన్నారు. పోలియో రహిత సమాజంగా మార్చాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిండు జీవితానికి రెండు చుక్కల పల్స్‌పోలియో చుక్కలను వేయించి అంగవైకల్యం రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రవీంద్ర, సిబ్బంది సుజాత, వాణి, ఎల్లమ్మ, వనజ, సురేష్, అనిత, తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదస్థితిలో బ్రాంచ్ పోస్టుమాస్టర్ మృతి

కట్టంగూర్,మార్చి 3,(ప్రభాతవార్త



అనుమానాస్పదస్థితిలో బ్రాంచ్ పోస్టు మాస్టర్ మృతిచెందిన సంఘటన మండలంలోని అయిటి పాములలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను అందించిన వివరాల ప్రకారం మండలంలోని అయిటిపాముల గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దేవరపల్లి యమున(30), ఖమ్మం అను ఆమె ఈ రోజు ఆదివారం ఉదయము నుండి బయటకు రాకుండా తలుపులు తీయకుండా ఉండటముతో గ్రామస్తులు ఆమె బంధువులకు ఏరోజు మధ్యాహనం 1.30 గంటలకు చెప్పగా నల్గొండలో ఉన్న వారు వచ్చి చూడగా ఆమె చున్నితో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని చనిపోయి ఉన్నదని, ఆమె మరణమునకు కారణము తెలియదని మరణము పై అనుమానము ఉన్నదని ఆమె అన్న దేవరపల్లి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

కట్టంగూర్,మార్చి 3,(ప్రభాతవార్త

జాతీయరహదారి అయిన కట్టంగూర్‌లోని నల్లగొండ ఎక్స్‌రోడ్డు వద్ద కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా టిఎస్ 30టిఎ 1167 నెంబర్ గల అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనంలో ధరావత్ వెంకటేష్ ప్రభుత్వం వారు పేద ప్రజలకు సప్లై చేసే పిడిఎస్ బియ్యమును అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజాపంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా నేరమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కట్టంగూర్,మార్చి 3,(ప్రభాతవార్త



మండలంలోని అటిపాముల గ్రామ శివారులోని చెరువు అన్నారం ఎక్స్ రోడ్ సమీపంలో జాతీయ రహదారి-65 రోడ్డు పైన హైట్ పాముల గ్రామానికి చెందిన సున్నపు రాజశేఖర్ (23) అను అతను తన సొంత పనిమీద నకిరేకల్‌కువెళ్లి,పని అనంతరం తిరిగి రాజశేఖర్ తన గ్రామం ఐటపాములకు బైకును డ్రైవింగ్ చేస్తూ వస్తుండగా , నకిరేకల్లు నుండి హైదరాబాదుకు వెళుతున్న సిమెంటు ట్యాంకర్ నెంబర్ గలదాని డ్రైవర్ లారీని అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి రాజశేఖర్ నడుపుతున్న బైక్ కు వెనుక నుండి టక్కరి ఇవ్వగా రాజశేఖర్‌కు బలమైన గాయాలయి అక్కడికక్కడే చనిపోయినాడు. అని మృతుడి అన్న, సున్నపు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి కట్టంగూర్ ఎస్సై ఎన్.శ్రీను. కేసును దర్యాప్తు చేస్తున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దేవరకొండ,మార్చి 3,(ప్రభాతవార్త



రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని అతి వేగంతో దూసుకొచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు, ఈ విషాద సంఘటన పట్టణంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి స్థానిక బస్సు డిపో ఎదుట శనివారం రాత్రి చోటు చేసుకుంది, సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు స్వర్గీయ నారాయణ గురు స్వామి కుమారుడు రాఘవేంద్ర శెట్టి (45) వృత్తి రీత్యా ఉడిపి హోటల్ నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు, కాగా శనివారం రాత్రి సమయంలో హోటల్ నుండి బయటకు వెళ్లి సంజీవని హాస్పిటల్ వెళ్లే వీధి నుండి బస్టాండు ఎదురుగా ఉన్న తమ ఉడిపి హోటల్ వైపుకు రోడ్డు దాటుతుండగా కల్వకుర్తి నుండి కొండ మల్లేపల్లి వైపు వస్తున్న బొలెరో వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది, దీంతో రాఘవేంద్ర శెట్టికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మృతి చెందాడు, మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు, మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ ఆదివారం తెలిపారు.

# పోలియో రహిత సమాజం నిర్మించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, మార్చి 3 (ప్రభాతవార్త

పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం పోలియో నిర్మూలనాదినోత్సవాన్ని పురస్క రించుకొని స్థానిక ఏరియా ఆసుపత్రి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి వైకల్యం లేకుండా చూడాలని తల్లిదండ్రులు, వైద్య సిబ్బందిని కోరారు. అదే విధంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరుణ గరు భార్గవ్ స్థానిక 45వ వార్డులోని కలాల్‌వాడలో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ ప్రారంభించి మాట్లాడుతూ 0నుండి 5 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరికి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చుక్కల మందును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ కేసా రవి, బంగారుగడ్డ యుపి హెచ్‌సి డాక్టర్ సుచరిత, కొంక శ్రీనివాస్, కొంక వెంకన్న, లింగపల్లి మట్టయ్య, ఆశావర్కర్ నాగలక్ష్మి, కోల మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్, దుబ్బతండా గ్రామాల్లో ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్, తాజా మాజీ సర్పంచ్ బోగవెల్లి వెంకరమణచౌదరి(బాబి)లు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియో చుక్కతో వైకల్యం పూర్తిగా దూరమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాలోతు అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సక్కు, భవానీ, ఆశావర్కర్లు మంగీ లున్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ల జంగా మల్లేశ్వరమ్మ, బంధనకంటి ఝాన్సీ, ఆశావర్కర్ దైద శకుంతలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అదే విధంగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, ఎం.లలితమ్మ, నవ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పోలియో కేంద్రాన్ని తనిఖీ చేసిన డబ్ల్యుహెచ్ఓ అబ్జర్వర్:

మిర్యాలగూడ పట్టణంలోని పిహెచ్‌సి, ప్రకాష్‌నగర్ పరిధిలోని రవీందర్‌నగర్‌లో పల్స్ పోలియో కేంద్రాలను ఆదివారం డబ్ల్యూహెచ్ఓ అబ్జర్వర్ ట్రేక్లిన్ డాక్టర్ నిపుల్ తనిఖీ చేశారు. చిన్నారుల సంఖ్య, పోలియో చుక్కలు చిన్నారులకు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ప్రభాకర్, హెచ్‌వోలు నాగమణి, మంజులత తదితరులు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

దేవరకొండ,మార్చి 3,(ప్రభాతవార్త

ఐదు సంవత్సరాలలోపు పిల్లలు పోలియో వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ తెలిపారు, ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలో స్థానిక బస్టాండ్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కృష్ణకుమారి, కౌన్సిలర్ కొండ్రపల్లి మల్లీశ్వరి, సిహెచ్ఓ నరహరి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ, ఎంఎల్ హెచ్ పి కీర్తి, సూపర్వైజర్ సఫియా, హెచ్ ఈ ఓ కలీం, లింగయ్య, ఏఎన్ఎం భవాని, కవిత తదితరులు పాల్గొన్నారు

## గంగారం మండలంలో పల్స్‌పోలియో

గంగారం, మార్చి 3, (ప్రభాతవార్త



ఏజెన్సీలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్‌పోలియోలో మండల వ్యాప్తంగా 99 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వైద్యారోగ్యశాఖవారు ఔరా అనిపించుకున్నారు. మండలంలోని గంగారం పిహెచ్‌సి పరిధిలో 783 మంది చిన్నారులకు గాను 769 మందికి పోలియో చుక్కలు వేసారు. ఇందుకొరకు 12 కేంద్రాలను ఏర్పాటు చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు చుక్కలు వేసే కార్యక్రమం కొనసాగించారు. అదేవిధంగా కోమట్లగూడెం పిహెచ్‌సి పరిధిలో 561 మంది చిన్నారులకు గాను 560 మందికి పోలియో చుక్కలు వేసి దాదాపు తమ లక్ష్యాన్ని పూర్తి చేసారు. మండలంలో కొనసాగిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జిల్లా ఎన్‌సిడి పిఓ నాగేశ్వర్‌రావు పరిశీలించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. ఈ కార్యక్రమంలో గంగారం, కోమట్లగూడెం వైద్యాధికారులు ప్రత్యూష, మురళీధర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఒరవడులకు ఐఐహెచ్‌టితో శ్రీకారం

-ఐఐహెచ్‌టి ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన కట్కూం వెంకటేశం

రాజాపేట (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి జాతీయ చేనేత సాంకేతిక సంస్థ(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) కాలేజీ మంజూరు చేయడం శుభ సూచకమని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్కూం వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం రాజాపేట మండలం రఘునాథ పురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐఐహెచ్‌టి మంజూరుతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 14 లక్షల, పద్మశాలిలకు నూతన ఒరవడుల పట్ల ముందుకెళ్లవచ్చని అన్నారు. సరైన చేనేత పనులు లేక ఉపాధి క్షీణించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేతన్నల పట్ల ఐఐహెచ్‌టి కొంత మేర ప్రభావం చూపుతుందని సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లాకు ఒక వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేసి పద్మాశాలి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయా లని ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జీఎస్టీ పన్నును ఎత్తివేయాలని, రాష్ట్రంలో చేనేత కార్మికులు తయారు చేస్తున్న వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గూడూరు, మార్చి 3, (ప్రభాతవార్త



గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికగా మారింది. ఈపాఠశాలలో విద్యనభ్యసించిన 1993-94 విద్యా సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులందరు ఆదివారం పాఠశాలకు చేరుకొని సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అప్పటి గురువులైన పోచయ్య, ఇబ్రాహిం, మాణిక్యం, శ్రీధర్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ సమావేశమై అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులైన ఆర్ఎంపి వైద్యుడు బట్టు సారయ్య, నూకల రాజు, కాయితోజు భాస్కర్, బొడ్డుల రమేష్, అమ్ము అజయ్, పుట్ట అయిలయ్య, వాంకుడోతు బద్యల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి సమ్మేళనాన్ని విజయవంతం చేసారు.

# పోలియో రహిత సమాజం కొరకు కృషి చేయాలి

**మునుగోడు,3మార్చి,ప్రభాతవార్త:**

గతంలో పోలియో వ్యాధితో అనేకమంది దివ్యాంగులుగా మారిపోయిన పరిస్థితి ఉండగా, ప్రభుత్వం ప్రతి చోట పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారిలో అవగాహన కల్పించడం కారణంగా నేడు పోలియో వ్యాధి ప్రభావం గణనీయంగా తగ్గింది.పోలియో మహమ్మారిని పూర్తిగా అంత మొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది.పోలియో చుక్కల కేంద్రాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఆసుపత్రులతో పాటు బస్టాండ్,ప్రధాన కూడళ్లలో కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కలను చిన్నారులకు పంపిణి చేసి వ్యాధి నివారణకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేస్తుంది.చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులో 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. 5 సంవత్సరాలలోపు పిల్లలు ఎంతమంది ఉన్నారో తెలుసుకుని మార్చి 4,5 వ తారీఖులలో ఇంటింటి సర్వేకు తిరిగి ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు



పోలియోచుక్కలు వేయనున్నారు.అన్ని వార్డులలోని 5 సంవత్సరాలలోపు చిన్నారులకు వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ మాసరాజు తెలిపారు.పిల్లలను పోలియోబారినుండి కాపాడుకునేందుకు పోలియో చుక్కలు ఖచ్చింతంగా వేయించాలని కోరారు.ఆదివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు.

## స్వామివారి యజ్ఞ మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ

**నాంపల్లి,3మార్చి,ప్రభాతవార్త:**



నాంపల్లి మండలంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం స్వామివారి యజ్ఞ మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఆలయ నూతన ధ్వజ పున:ప్రతిష్ట ,మహాశివరాత్రి, శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, లక్ష్మి రామకోటి గీత యజ్ఞ మహోత్సవ కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## భర్త ప్రేరణ...ఆమె సాధన

**చిట్యాల రూరల్, మార్చి 03, ప్రభాతవార్త:**

చిన్నప్పటి నుండి చదువులపై ఉన్న ఆసక్తి, పట్టుదలకు తోడు తన భర్త ప్రేరణలో ఉన్నత విద్యను అభ్యసించి ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికైంది. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జిల్లా యాదయ్య భార్య జిల్లా విజయలక్ష్మి స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి, నల్లగొండ పట్టణంలోని కళాశాలలో ఇంటర్, ఎన్జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికామ్, ఎంకామ్, నాగార్జునసాగర్ ప్రభుత్వ కళాశాలలో బీఎడ్ పూర్తి చేసింది. 2023లో గురుకుల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రకటన వెలువడటంతో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలనే లక్ష్యం దీనికి తోడు చదువుకు సార్థకత ఉండాలనే ఉద్దేశంతో తన భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సహించారు. ఇంటి వద్దనే ఉంటూ సంసార బాధ్యతలు నిర్వర్తిస్తూనే పరీక్షకు సన్నద్ధమై ఆగస్టులో పరీక్ష రాసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ (కామర్స్), టిజిటి (సోషల్)లో ఉద్యోగం సాధించింది. ఆమె ఉద్యోగ సాధనకు అవసరమైన సహకారాన్ని సమయాన్ని భర్త ఇచ్చారు. పిల్లలను చూసుకోవడంలో ఎలాంటి అవాంతరాలు కలుగలేదు. కుటుంబ సభ్యుల ప్రోత్సహం ఉంటే ఏదైనా సాధించవచ్చని విజయలక్ష్మి చెప్పారు. ఈనెల 4న




(నేడు సోమవారం) రోజున హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతేల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఆమెను గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడిగె సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం సీనియర్ నాయకులు కేతరాజు అంజయ్య, జిల్లా లక్ష్మయ్య, సీమ అంజయ్య, బొబ్బల శంకర్‌రెడ్డి, బొడిగె శ్రీనివాసులు ఒక సంయుక్త ప్రకటనలో అదేవిధంగా గ్రామ ప్రజలు, స్నేహితులు వాట్సప్ గ్రూపులలో అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రారంభమయిన హనుమాన్ గుడి వార్షికోత్సవాలు

**నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త**



మండలంలోని నైబాయి గ్రామంలో కొలువై ఉన్న హనుమాన గుడి ద్వితీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రధానార్చకులు జానకిరామశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అఖండ దపారాధన, స్వామి వారికి చందనాభిషేకము, నవగ్రహాల అభిషేకములు, లక్ష్మీ గణపతి హనుమాన్ యజ్ఞం దీక్షా కంకణం ఇత్యాది పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పూజా కర్యాక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సోమ యుగంధర్ రెడ్డి, కమిటి సభ్యులు పైళ్ళ నర్సిరెడ్డి, సోమ వెంకట్ రెడ్డి, పైళ్ళ జనార్ధన్ రెడ్డి, పైళ్ళ సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కందకట్ల నర్సిరనెడ్డి, పాశం వెంకట్ రెడ్డి, సోమ నర్సిరెడ్డి, సైదిరెడ్డి, భగవంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి ... రెండు చుక్కలు

**చిట్యాల రూరల్, మార్చి 03, ప్రభాతవార్త:**



ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి జీవితానికి వెలుగునివ్వాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎల్. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలోని పోలియో చుక్కలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. తల్లిదండ్రులు బాధ్యతగా తమ బిడ్డలకు పల్స్‌పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి బాటలు వేయాలన్నారు. మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ్మ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు చుక్కలు వేశారు. పెద్దకాపర్తిలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎలికట్టెలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు చుక్కలు వేశారు. ఆయా కార్యక్రమాలలో నూతి వెంకటేష్, తెల్సురి రాజు, ఏర్పుల వెంకన్న, జక్కలి మల్లేష్, పెంటయ్య, నాగార్జున యాదగిరి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు నూరేళ్ళకు రెండు చుక్కలు

**పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి - ఎంపిపి**

**నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త**



పోలియో మహమ్మారి నుంచి చిన్నారులను పానాడుకునేందుకు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో చుక్కల నివారణ కార్యక్రమం చేపట్టినట్లు నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.నిండు నూరేళ్ళ జీవితం ఎటువంటి పోలియో సంబంధిత వైకల్యం లేకుండా ఉండేందుకు రెండు చుక్కల పోలియో ఆధారమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ 0–5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. పల స్పోలియో రాష్ట్ర పరిశీలకులు సైదులు, జిల్లా మలేరియా అధికారి ఆర్.దుర్గయ్య, క్షేత్రస్థాయిలో కార్యక్రమ అమలు తీరును పర్యవేక్షించారు.కార్యక్రమాలలో మండల వైద్యాధికారి డా॥జి.రామకృష్ణ, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య,సిహెచ్ఓ శ్రీరాములు, రూట్ సూపర్‌వైజర్లు శ్రీనయ్య,శేఖర్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

**నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త**



ఈ నెల 8వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించు ఉత్సవాలకు హాజరయి స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొనాలని ఆలయ అర్చకులు మరియు కమిటి సభ్యులు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు ఆహ్వానం అందజేశారు.ఆహ్వానించిన వారిలో పుల్లెంల శ్రీనివాస్,సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి,గర్దాసు వెంకన్న, వేముల నర్సింహ్మా, శిగ విష్ణు, భగవాన్ శర్మ, జెరిపోతుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఉత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురంలోని కుమ్మరివాడలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆదివారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు చిలువేరు జంగయ్య తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిలువేరు సాయిబాబా, కృష్ణయ్య, ముత్యాలు, నర్సింహా, వెంకులు, భిక్షం, సత్తయ్య, యాదయ్య, లోకనాధం, చిలువేరు మల్లేశం, శెట్టి శివకుమార్, ప్రసాద్, నరేష్, కృష్ణ తదితరులున్నారు.



# మైసయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





## ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల రూరల్, మార్చి 03, ప్రభాతవార్త:* చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరికుప్పల మైసయ్య శనివారం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ ఆదివారం వేర్వేరుగా ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి మైసయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మైసయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి వెంట నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశం, జిల్లా నాయకులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కంచర్ల వెంకటరెడ్డి, మాద యాదగిరి, దూదిమెట్ల సత్తయ్య, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మ, గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్, సింగిల్‌విండో డైరక్టర్ బోయపల్లి స్వామిగౌడ్, మాజీ అధ్యక్షులు చెలివేరు అంజయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు అవుల రమేష్, రుద్రారపు శ్రీను, సీనియర్ నాయకులు మామిడి నగేష్, నందిపాటి మహేష్,కొత్త నాగరాజు, రుద్రారపు లక్ష్మణ్, మెట్టు అశోక్, అవుల శ్రీను, చొల్లేటి సతీష్, బీరం రత్నారెడ్డి, వలిగొండ లింగయ్య, బిక్షం, శిరుసు ముత్యాలు, తిరందాసు నరేష్, దేశపాక శ్రవణ్, కొండ వెంకన్న గౌడ్, బొజ్జ శంకర్, వలిగొండ సత్యనారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం




**చిట్యాల రూరల్, మార్చి 03, ప్రభాతవార్త:** వరి పంట పొలాలు ఎండిపోయిన రైతాంగానికి ప్రతి ఎకరాకు రూ. 25వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి పంటల వివరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగు చేస్తున్న రైతాంగానికి పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు లేక, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల మీదనే ఆశపెట్టుకున్న రైతులు ఆ బోర్లెండిపోవడం వల్ల సరిపడా నీరులేక పంటలు ఎండిపోయి, జీవులకు మేతగా మారుతున్నాయన్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి పోగా ఆరుగాలం కష్టపడి శ్రమ వృధా అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే పిల్లాయిపల్లి కాల్వ ఉన్నప్పటికి నీరు రాకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి వేసవికాలం రాకముందే కరువు తాండవిస్తుందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహ, ఆవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను, లడే రాములు,సాపిడి ఆంజనేయులు, నరేష్, లక్ష్మమ్మ, మోటె కిష్టయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



*చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త:* ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సయిదా సయ్యద్ కుటుంబ సభ్యులు చిట్యాలలో పునర్నిర్మాణం చేసిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి, మహ్మద్ మదని సాహెబ్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, ముస్లిం మత పెద్దలు ముఫ్తి సిద్దిక్ సాహెబ్, మౌలానా సాహెద్దిన్ హాష్మి, హాఫీజ్, పీర్ షబ్బీర్ హమ్మద్, అబ్దుల్ సమద్ ముఫ్తి, ఎస్‌కె. ఇబ్రహీం, జహంగీర్, సయ్యద్ అన్వర్, కరీమ్ సదర్, జమీరొద్దిన్, షుకూర్, నిస్సార్, ముబీన్, ముక్తదీర్ అహ్మద్, షకీల్, జావేద్ పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో నూతన రేషన్ షాపు ప్రారంభం

*నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త*



డీలర్లు లేని రేషన్ షాపులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి డీలర్లను కేటాయించింది.ఈ క్రమంలో మండలంలోని చెర్వుగట్టు గ్రామంలోని రేషన్ షాపుకు కొండేటి నాగలక్ష్మి డీలర్‌గా ఎంపికయ్యారు.వారి యొక్క నూతన రేషన్ షాపును ఆదివారం మండల తహశీల్దార్ వెంకటేశ్వర రావు ప్రారంభించారు.కార్యక్రమంలో ఆర్ఐ తరుణ్, సర్పంచ్ మల్ల బాలకృష్ణ , నల్లగొండ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పారుపల్లి నాగరాజు, మండల అధ్యక్షుడు తెరటుపల్లి ఉపేందర్, శిగ భిక్షమయ్య, చింత సైదులు, వంగాల రాందాసు,కోటి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి రాములు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య రాములు అంతిమ యాత్రలో పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి వారిని ఓదార్చారు.






# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

*చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త:*



చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జాతీయ పోలియో నిర్మూలనలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. 17 బూతులు, 2 ట్రాన్సిట్ పాయింట్‌లు, 1 మొబైల్ టీమ్‌లతో మొత్తం 2690 మంది పిల్లలకు పోలియో చుక్కలు అందజేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ అజర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, జడల పూలమ్మ చిన్నమల్లయ్య, జిట్ట పద్మ బొందయ్య, డాక్టర్ సత్య నరేష్, సిహెచ్ఓ. శ్రీనివాస చక్రవర్తి, పిఎంఓ. అనిల్ బాబు, ఎంపిహెచ్ఏ రమేష్ ఆరోగ్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్



**నకిరేకల్,మార్చి 03, ప్రభాతవార్త:** పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి నందు పల్స్ పోలియో కేంద్రంను స్థానిక ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ అర్చన, సిహెచ్ఓ సుందర్, ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్త జానకి, స్థానిక ప్రజాప్రతినిధి జటంగి వెంకట నర్సయ్య, ఆశ కార్యకర్తలు ఆదిలక్ష్మి, విజయ రాణి, చంద్రకళ పాల్గొనటం జరిగింది.

# మాజీ ఎంపి బూర నర్సయ్యను కలిసిన మండల నాయకులు

*చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త:* భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పేరు ప్రకటించిన సందర్భంగా ఆయనను చిట్యాల మండల నాయకులు హైదరాబాద్‌లో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, పబ్బు వెంకటేశ్వర్లు, చిట్యాల రూరల్ మండల ఇంచార్జి జయరావు రామకృష్ణలు ఉన్నారు.

# 93 శాతం పూర్తి చేశాం

**నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త :**రాష్ట్రంలో పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో మొత్తం 2933 మంది పిల్లలకు చుక్కల మందు పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించి ఆరోగ్య సిబ్బంది స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ం, వివిధ చోట్లలో ఏర్పాటు చేసిన బూత్‌లు, బస్టాండ్ తదితర ప్రదేశాలలో మొత్తం 2748 అనగా 93.6 శాతం పల్స్ పోలియో చుక్కలను అందజేసినట్లు మండల వైద్య అధికారి డా॥జి.రామకృష్ణ, సిహెచ్ఓ బడుగు శ్రీరాములు తెలిపారు.అదే విధంగా నేడు రేపు ఇంటింటికి తిరిగి 0-5 సంవత్సరాలలోపు పిల్లలు ఎవరయినా మిగిలినట్లయితే వారికి పల స్ పోలియో చుక్కలను వేయనున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కృషిని వారు అభినందించారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**–మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి**

ప్రభాతవార్త సూర్యాపేట:

పిల్లల మర్రి మహాశివరాత్రి ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిల్లలమర్రి మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కర్ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈనెల 7 నుంచి 11 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు, దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, కౌన్సిలర్ బచ్చల శ్రీనివాస్, శివాలయాల కమిటీ చైర్మన్ కోట్ల సైదులు గౌడ్, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, చింత వెంకన్న, కొండా వెంకన్న, శ్రీనివాస్ గౌడ్, రాపర్తి శివశంకర్ గౌడ్,



దేవాలయాల కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ఐదు ఏళ్లలోపు లోపు పిల్లల పోలియో చుక్కలు వేయించాలి





**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఐదు ఏళ్లలోపు లోపు పిల్లల పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరు శాతం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈకార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ నిత్యానంద, ఎంసిహెచ్‌పిఓ డాక్టర్ అరుంధతిరెడ్డి పాల్గొన్నారు.

# కరువుతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి





**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

నకిరేకల్, మార్చి 3,ప్రభాతవార్త

నల్గొండ జిల్లాలో కరువు విలయతాండము చేయుచున్నది ఏ గ్రామానికి వెళ్ళినా భూగర్భ జలాలు తగ్గి బోర్లు బావులు చెరువులు కుంటలు ఎండి పోయి వరి పండ్ల తోటలు ఎండిపోయి రైతాంగం నష్టపోయినారు ఈరోజు నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి జిల్లా సిపిఎం పార్టీ రైతు సంఘం ప్రతినిధి బృందం పర్యటనకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి ఎక్స్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో 2000 ఎకరాల వరి సాగు చేయగా సుమారు 15 00 ఎకరాలు వరి ఎండిపోయి పెద్ద ఎత్తున నష్ట పోయినారు కౌలు రైతులు చాలామంది ఉన్నారు రైతులు పంట కాపాడు కొనుటకు రైతులు ఐదు నుండి 11 బోర్డు వేయగా మొత్తం గ్రామము లో 1500 బోర్లు కొత్తగా వేసి పెద్ద ఎత్తున రైతులు నష్టపోయినారు గుడిపాటి ఐలయ్య అనే కవులు రైతు 30 ఎకరాలు వరి పంట చేస్తే అందులో 25 ఎకరాలు పూర్తిగా ఎండిపోయి పశువులను మేపడం జరుగుతున్నది ముఖ్యంగా పున్నం రాజు బుచ్చయ్య అనే రైతు ఆరు ఎకరాల పొలాన్ని కాపాడుకోవడానికి 11 బోర్లు వేసిన చుక్క నీరు రాక ఎండిపోయినవి ఎకరానికి 25 నుండి 30 వేల రూపాయలు పెట్టుబడి అప్పులు తెచ్చి రైతులు నష్టపోయినారు మా దృష్టికి వచ్చినది ఆవేదన వ్యక్తం చేసినారు ప్రభుత్వ యంత్రాంగం కదిలి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపరిహారం అంచనా వేయాలి ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. కరువులు తాగునీరు ఎద్దడి నివారణకు ఎస్ఎల్బీసీ నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రైతు సంఘం సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కార్యదర్శి సభ్యులు సయ్యద్ హాశం, పార్టీ మండల కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్‌గౌడ్, రైతు సంఘం మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, రైతు సంఘం నాయకులు బచ్చుపల్లి లక్ష్మణరావు, దోరేపల్లి ఎల్లయ్య, దొరిపెల్లి వెంకటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మర్రి బక్కయ్య, జోజి ఏసు, కంది కంటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8 నుంచి రాచకొండ పర్యాటక ఉత్సవాలలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలంలోని రాచకొండలో రాచకొండ చారిత్రక, పర్యావరణ, పర్యాటక, పరిరక్షణ రాచప్ప సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి 10 తేదీ వరకు రాచకొండ 8వ పర్యాటక ఉత్సవాలను నిర్వహించడం జరగుతుందని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీన శివరాత్రి ఉత్సవాలు, గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలతో పాటు ఖమ్మం, కరీంనగర్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారని, వారి కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

మునుగోడు,3మార్చి,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీ పరిధిలో మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం సొసైటీ చైర్మన్ బొజ్జ సంధ్యరెడ్డి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, తన బ్లౌజులు, ఇతర అవసరమయ్యే దుస్తులను తామే కుట్టుకోవడమే కాకుండా ఉపాధి పొందాలని అన్నారు. మహిళలు తాము ఆర్థికంగా ఎదిగి, కుటుంబానికి ఆసరా నిలవాలని సూచించారు. మునుగోడు నియోజకవర్గ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 45 రోజులపాటు ఉదయం 11 గంటలనుండి మద్యాహ్నం 2 గంటలవరకు సాయి దుర్గ కాంప్లెక్స్‌లో నిర్వహించడం జరుగుందని తెలిపారు. ప్రతి గ్రామంలో 30 నుండి 40 మంది మహిళలు ఉన్నట్లైతే అక్కడకే వచ్చి శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.

# పేదరికాన్ని జయించిన సైదయ్య

చింతపల్లి,3మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని అర్జనాపురం గ్రావ ానికి చెందిన రైతుకూలి భవా ండ్లపల్లి రాములు, యాదమ్మల కువ ారుడు సైదయ్య చిన్నతనంనుండి పేదరికాన్ని అనుభవిస్తూ ప్రభుత్వ హాస్టల్లో ఉం టూ కష్టపడి చదివి ఎంబిఏ ఫైనాన్స్ పూర్తి చేశాడు. కడు పేద రికంలోనూ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా గు రుకుల అధ్యాపకుల పరీక్ష రాసి ఉత్తీర్ణు డై టిజిటీ హిందీ అధ్యాపకునిగా ఎం పికయ్యారు. దీంతో అర్జజనాపురం గ్రామంలో సైదయ్యకు తమతమ శుభాకాంక్షలు తెలిపారు.

# వృద్ధఅనాధాశ్రమంలో అన్నదానం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీలో ఉన్న ఇందిరా వృద్ధ అనాధ ఆశ్రమంలో మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్య నారాయణ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, అనాధలకు, మానసిక దివ్యాంగులకు అన్న వితరణ కార్యక్రమం చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరి రమాదేవి, కనుమంత వెంకట కుమారి, దాములూరి కృష్ణకుమారి, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో పల్స్‌పోలియోలియో

దేవరకోండ, మార్చి 3, ప్రభాతవార్త



దిండి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రం వద్దఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్ పి.హెచ్.సి వైద్యాధికారిణి శైలిమ ఎంపీటీసీలు ఏటి రాధిక బుషిపాక వెంకటయ్య ఏఎన్ఎం రుక్సానా ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు,.

# పల్స్ పోలియోను ప్రారంభించిన జెడ్పీటిసి

హాలీయ మార్చి,ప్రభాతవార్త:

పల్స్ పోలియో చుక్కల పంపిణి కార్యక్రమాన్ని ఆదివారం జడ్పీటిసి ధనావత్ భారతి, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్. శంకర్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెండు రూట్లలోని ఆరు ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా 80మంది సిబ్బంది 17 కేంద్రాలలోని 5 సంవత్సరాలలోపు 3,133 మంది చిన్నారులకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల



శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల పట్ల భయం వీడాలి

## -విద్యార్థులకు బహుమతుల అందజేత: ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త

పరీక్షల పట్ల విద్యార్థులు భయం వీడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్‌టెస్ట్ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో గత నెల 18న నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మపాటి శంకర్‌తో కలిసి స్థానిక కెఎల్ఎన్ జూనియర్ కళాశాలలో అదివారం అందజేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా అరోగ్యంగా ఉండాలని, ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేయాలని, భవిష్యత్‌లో సాధించే విజయానికి ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల



ప్రిన్సిపల్ కిరణ్, కరస్పాండెంట్ నరేందర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, జిల్లా సహాయకార్యదర్శి కోరే రమేష్, రమావత్ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కుర్రా సైదానాయక్, జగన్‌నాయక్, సుమన్, అఖిల్, ప్రసన్న, నాగపుష్ప, రవినాయక్, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించిన యాద్గార్‌పల్లి వాసి

మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన తిప్పన సోమయ్య-యాదమ్మలకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ఇందులో నాల్గవ సంతానమైన అనిత మొదటి నుండి స్టడీలో ఫస్ట్ ర్యాంకర్. కాగా స్థానిక యాద్గార్‌పల్లి జడ్‌పిహెచ్ఎస్‌లో 4వ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసించింది. మిర్యాలగూడ పట్టణంలో ఇంటర్మీడియట్ సవిత జూనియర్ కళాశాల, విజేత డిగ్రీకళాశాలలో బిఎస్‌సి పూర్తి చేసింది. భవన్స్ న్యూసైన్స్‌లో ఎంఎస్సి, సిఎస్ఐఆర్-ఐఐసిటీలో కెమిస్ట్రి విభాగంలో



పిహెచ్‌డి పూర్తి చేసింది. 2015లో పెళ్లి కాగా అమెకు హార్థిక్, మోక్తిక సంతానం కలిగారు. ఈ క్రమంలో తన పిల్లలను చూసుకుంటూనే మొదట గురుకుల లెక్చరర్ పోస్టు పరీక్ష రాసి కొద్ది తేడాతో కొలువును కోల్పోయింది. మళ్లీ కానిస్టేబులైన తన భర్త సహకారంతో రోజుకు 6 నుండి 7 గంటల పాటు చదివి జేఎల్, డిఎల్ పరీక్షలు రాసి ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించారు. కష్టపడి చదివితే..ఏ కొలువునైనా సాధించడం కష్టం కాదంటున్న అనిత పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

## బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరించిన సీఐ ధనుంజయ

దేవరకొండ మార్చి 3 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సీఐ ధనుంజయ, పెద్దవూర ఎస్ఐ వీరబాబులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బీసీ విద్యుత్ ఉద్యోగులు అనంతరం బీసీ యూనియన్ ఆధ్వర్యంలో నూతన డైరీని వారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ సెక్రటరీ నాతి యాదయ్య, దేవరకొండ డివిజన్ ప్రెసిడెంట్ పెద్దిశెట్టి వసంత్‌కుమార , దేవరకొండ సబ్ డివజన్ సెక్రటరీ సరందస్, రవి, దేవరకొండ సబ్ డివిజన్ ప్రెసిడెంట్ మునగాల పరిపూర్ణచారి, నాంపల్లి సబ్ డివిజన్ ప్రెసిడెంట్ నడింపల్లి వేణు, కొండమల్లేపలి లైన్‌మెన్ నరేందర్, మహేష్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యం సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు పోలియో చుక్కలు

దేవకొండ మార్చి 3 ప్రభాతవార్త:

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆర్యవైశ్యం సంఘం పట్టణ అధ ్యక్షుడు ఉరె జనార్ధ న్ తెలిపారు. ఆదివారం స్థానిక చౌరస్తాలో కొండమల్లేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 3950 మందికి గాను 3871 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు డా.ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉట్కూర్ వేమన్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హెచ్. శ్రీరాములు, మిర్యాల శ్రీనివాస్, పాంపాటి శ్రీధర్, ఉరె నరేష్, సముద్రాల రమేష్‌రెడ్డి, మధు, నీలం శ్రీనివాస , కొర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







## మూడు ఉద్యోగాలు సాధించిన దైద రవి

మిర్యాలగూడ, మార్చి 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్‌కి చెందిన దైద రవి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించాడు. ఇంగ్లీష్ విభాగంలో జూనియర్ లెక్చరర్, గురుకుల పిజిటి, టిజిటి ఉద్యోగాలకు రవి అర్హత సాధించగా, తనకు ఇష్టమైన లెక్చరర్ పోస్ట్‌లోనే కొనసాగుతానని తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి లక్ష్యం చేరుకోవాలన్నారు. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించిన రవికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

నూతనకల్,3మార్చి,ప్రభాతవార్త:



తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు మేనమామ అయిన దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధర్మరావు ఉప్పలయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆదివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ మృతుని గ్రామానికి రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావుతో కలిసి వెళ్లి ఉప్పలయ్య చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట దంతాలపల్లి ఎంపీపీ ఒలాద్రి ఉమా మల్లారెడ్డి, తుంగతుర్తి వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు రజాక్, మామిడి సర్వయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, గుండగాని రాములుగౌడ్,, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలి

### ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్



నూతనకల్,3మార్చి,ప్రభాతవార్త:

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్య క్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య, డాక్టర్ లింగమూర్తి, ఏఎన్ఎం భారతి, హెల్త్ అసిస్టెంట్లు సోమన్న, యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు ఏర్పాటు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 3 – ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు రావడం చాలా సంతోషంగా ఉందని, అధ్యాపకుల కోరిక మేరకు ప్రభుత్వం, ఇంటర్‌బోర్డు ఈ నిర్ణయం చేయడం చాలా మంచి నిర్ణయం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఈ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపును విజయవంతం చేయడానికి అధ్యాపకులు అందరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి, కళాశాల కరస్పాండెంట్ నికోలస్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ అసోసియేషన్ నాయకులు శేషుబాబు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జాస్తి రమేష్, పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయభాస్కర్, గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా నాయకుడు విజయకుమార్, షాహినా సుల్తానా, నందికొండ వెంకన్న, జాన్, కౌన్సిలర్లు రవీంద్రబాబు, లక్ష్మీనారాయణ, బండి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్ర స్వామి వారిని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి పట్టువస్త్రాలు, శ్రీస్వామి మెమోంటో, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు

**- ఐదేండ్ల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి**

**- పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**



కొత్తగూడెం, మార్చి 3 – ప్రభాతవార్త: పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు బాధ్యతాయుతంగా పోలియో చుక్కలు వేపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ముమ్మరంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులో చిన్నారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోలియో చుక్కలు వేశారు. పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటని, ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి కాళ్లు, చేతులు వంకర అవుతాయని, కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోందని, ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుందని తెలిపారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, మార్చి 3 – ప్రభాతవార్త: జగన్నాథపురం – కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ సీటు ఆదివాసీలకే కేటాయించాలి

**-లేనిపక్షంలో ఉద్యమ బాటకు సంసిద్ధం**

**-ఆదివాసీ సంఘాల జేఏసీ**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలంలో ఆదివారం సుందరయ్య కాలనీలో జాతీయ ఆదివాసీ – అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర, పలు సంఘాల ఆదివాసీ జేఏసీ నాయకులు, వక్తలు మాట్లాడుతూ .. మహబూబాబాద్ పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుండి వలస వచ్చిన లంబాడీలకే ప్రాధాన్యత ఇస్తున్నందన, అసలైన గిరిజనులు, ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, అన్యాయం చేసిన పార్టీలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్తామని స్పష్టం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్‌లోఓ 12.50లక్షల మందికి గాను ఆదివాసీలు 3.75లక్షల మంది ఉన్నారని లంబాడీలు 2.50 లక్షలు ఉన్నారని, మెజార్టీ ఉన్న ఆదివాసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల అడ్వైజర్ పొడుగు శ్రీనాథ్, తుడుందెబ్బ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం నారాయణదొర, ఆదివాసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణదొర, ఆదివాసీ రాష్ట్ర సీనియర్ నాయకుడు చిచ్చడి శ్రీరామూర్తి, సున్నం లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంజా శ్రీను, గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జ నరసింహారావు, గొగ్గల రామకృష్ణ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు వర్స శ్రీనివాసరావు, కొమరం పైదులు, ఆదివాసీ నాయకులు సోయం సుక్రాం, మర్మం చిట్టిబాబు, పాల్వంచ వెంకటేశ్వర్లు, సోడె వీరాస్వామి, ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు ముక్తి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో 'సైన్స్‌ఫెయిర్' కుంభకోణం

**- రూ.2 లక్షల వరకు స్వాహా చేసేందుకు పన్నాగం**

**- సొమ్ము ఒకరు పెడితే... మరొకరు బిల్లు పెట్టారు...**

**- డబ్బులు దొబ్బేందుకు 'రాజు'గారి ప్లాన్...**

**- ఏం చేయకుండానే రూ.80 వేలు ఎలా ఖర్చు అయింది.?**

**- అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు**




కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 3 – ప్రభాతవార్త: "అన్ని శాఖల్లో అవినీతి, అక్రమాలు జరుగుతాయి... కొంతలో కొంతైనా డబ్బులు కూడబెట్టుకునేందుకు అధికారులు చూస్తారనే విషయం అందరికీ తెలిసిందే... అయితే విద్యాశాఖలో కూడా కాసులు వస్తాయని ఈ అధికారి నిరూపిస్తున్నారు..." విద్యార్థులకు మౌలిక వసతులు, కావాల్సిన ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం తరపున మంజూరైన డబ్బుల్లో తన చేతివాటం మూలంగా ఎలాంటి ఖర్చులు చేయకపోయినా కానీ లేనిపోని బిల్లులు పెట్టి వేలకు వేలు దోచుకుంటూనే... తాజాగా వేల రూపాయలు సరిపోవడం లేదని అనుకున్నారో ఏమో కానీ... 'రాజు'గారు మాత్రం లక్షలకే ఎసరు పెట్టారు. ఏకంగా సుమారు రూ.2 లక్షల వరకు డబ్బులు కాజేసేందుకు భారీ ప్లాన్ వేశారని ప్లాన్ ఉపాధ్యాయులు చెప్పకనే చెప్తున్నారు. ప్రతి సంవత్సరం జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే దీనికి కర్త, కర్మ, క్రియగా ఉన్న అధికారి ఈ ఏడాది పాల్వంచ కేంద్రంగా జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. అదే విషయాన్ని కలెక్టర్‌కు తెలిపారు. అందుకు అయ్యే ఖర్చు వివరాలను కూడా తెలిపారు. అయితే విద్యాశాఖపై ఉన్న అభిమానంతో కలెక్టర్ రూ.5 లక్షలు విడుదల చేశారు. సైన్స్ ఫెయిర్ ఆఫ్‌లైన్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుండగా కరోనా థర్డ్‌వేవ్ కారణంతో ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించాలని ప్రభుత్వ అధికారులు ఆదేశించారు. దీనివల్ల సదరు అధికారికి డబ్బులు రావేమో అనుకొని అసలు జరగని సైన్స్ ఫెయిర్‌కు రూ.80 వేలు ఎలా ఖర్చు పెడతారు... తాము అన్ని పనులు చేశాం, ఇప్పుడు ఆన్‌లైన్‌లో అంటే ఎలా అంటూ ఎంత కాదనుకున్నా మాకు రూ.80 వేలు ఖర్చు అయిందని దొంగలెక్కలు చూపిస్తు కలెక్టర్ మంజూరు చేసిన రూ.5 లక్షల్లో రూ.4.20 లక్షలు వాపసు చేసేశారు. అర్థం పర్థం లేని బిల్లులు పెట్టి రూ.80 వేలు దొబ్బేశాడు. అయితే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ సమావేశం పాల్వంచ యర్రగుంట పాఠశాలలో నిర్వహించారు.

**- డబ్బులు దొబ్బేందుకు 'రాజు'గారి ప్లాన్...**

యర్రగుంట పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు, అయ్యే ఖర్చు మొత్తం ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం భరించింది. అన్ని ఏర్పాట్లు వారే చేశారు. అందుకు అయిన ఖర్చు కూడా వారే భరించారు. అయితే ఈ కార్యక్రమం తామే చేశామని సదరు అధికారి చెప్పడం మరీ విడ్డూరంగా ఉందంటూ టీచర్లు చెప్పుకుంటున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం, నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ) సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించినా కానీ ఖర్చు మొత్తం పూర్వ విద్యార్థుల సంఘమే పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి పూర్తి బాధ్యత కూడా వారే వహించారు. ఈ నేపథ్యంలో సదరు అధికారి తన హయాంలోనే ఇదంతా జరిగిందని చెప్పుకుంటున్నారు. వారు సొమ్ము పెడితే సదరు అధికారి మాత్రం ఇందుకు ఖర్చు అయిందని, దాని తాలూకా బిల్లులు చెల్లించాలంటూ బిల్లు పెట్టడం మరీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ) సంస్థనే ఈ కార్యక్రమం చేసినట్లు బిల్లులు పెట్టడం ఏంటి.? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి బిల్లులు చూపించి సుమారు లక్ష రూపాయల కంటే ఎక్కువే అయిందని చెప్పి ఆ డబ్బులు కూడా కాజేసేందుకు చూస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక విభాగం తరపున జిల్లా సైన్స్ ఫెయిర్‌కు రూ.20 వేలు ఇస్తుంది. ఆ డబ్బులను కూడా నొక్కేయాలని ప్లాన్ వేశారు సదరు అధికారి. అయితే పూర్వ విద్యార్థులు ప్రదర్శన పెడితే దాన్ని తామే చేసినట్లు చూపిస్తు ప్రభుత్వానికి బిల్లు పెట్టడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సదరు అధికారి తీరుపట్ల ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మరీ ఇంత దారుణానికి ఒడిగడుతున్న సదరు జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# సాగర్ ఆయకట్టులో గ్రామాలకు నీటి సమస్య పరిష్కరించాలి



సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యుడు గుంజ వెంకటేశ్వర్లు, రైతులు గుగ్గిళ్ల అంజయ్య,చింతమల జోజి, దారావత్ సౌర,బిట్టు,పుల్లయ్య, ధారావత్ బిక్లా, నాగాచారి, సోమయ్య, చంద్రయ్య, భాస్కర్,తదితరులు పాల్గొఆన్నరు.

**ఆత్మకూర్ ఎస్,3మార్చి,ప్రభాతవార్త:**

: సాగర్ ఎడమ కాలువద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టు ప్రాంతంలో గ్రామాలకు సాగు,తాగు నీటిని అందించాలని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల పరిధిలోని దూపహాడ్, లింగాల, జల్మాలకుంట తండాలలో ఎల్ 27 లిఫ్ట్ కింద ఎండిపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి నెల ప్రారంభంలోనే ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నాయని,చాలా గ్రామాలలో మంచినీటి సమస్యతో బాధపడుతున్న పరిస్థితులు ఉన్నాయని,మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో చేతి పంపులు లేక గత్యంతరం లేని పరిస్థితుల్లో వ్యవసాయ బావులవద్దనుండి బిందెలతో బారులు కట్టి రోజంతా నీటిని తీసుకెళుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.గిరిజన తండాలలో పరిస్దితి ఇంకా అధ్వాన్నంగా ఉందని తెలిపారు.చేతికి వచ్చిన పంట కళ్లముందే ఎండిపోయి పశువలుకు ఆహారంగా మారుతుంటే రైతు దిగులు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో

# గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులు

### మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవెందర్ ముదిరాజ్

**ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :**

జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉన్నతాధికారులు అమలు చేయాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవెందర్ ముదిరాజ్ అన్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవెందర్ జాకారం గ్రామానికి వచ్చి ముదిరాజుల సమక్షంలో ఆయన మాట్లాడారు. గత 8 దశాబ్దాల క్రితం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే దారిలో ములుగు సమీపంలోని జాకారం గ్రామంలో వెలిసిన గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులుగా ఉండే వారని చరిత్ర చెబుతున్న సత్యమని, దానికి కోర్టుకు సమర్పించగా కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. జాకారం గ్రామ గట్టమ్మ ముదిరాజు (తెనుగు) పూజారుల సేవా పరస్పర సహాయక సంఘం అధ్యక్షులు ఈర్ల చేరాలు అధ్యక్షతన గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవెందర్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ 1953 వ సంవత్సరంలో గట్టమ్మ దేవాలయం ఏర్పాటు చేసుకుని ముదిరాజులే పూజలు నిర్వహించేవారని, 1998 వ సంవత్సరంలో ములుగు ప్రాంతం వారు అది వాళ్ల ఏరియా అని అనడంతో సర్వే చేయించగా అది జాకారం గ్రామ పరిధిలోనిదేనని అప్పటి అధికారులు సర్వే రిపోర్టు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ నాయకపోడు సేవా ట్రైబల్ సంఘం రి.నెం. 1082 / 93 అనే సంఘం అప్పటి ఆదిలాబాద్ జిల్లా మందమర్రి పేరున ఉందని అదే పేరుతో ములుగు జిల్లాలో సంఘం ఉన్నట్లు సృష్టించి కోర్టును ఆశ్రయించి తప్పుదోవ పట్టించినందుకు అప్పట్లో కొందరికి జైలు శిక్ష కూడా పడిందని ఆయన తెలిపారు. 2000, 2002 సంవత్సరంలో అలాగే 2009 వ సంవత్సరంలో కేస్ లన్నీ నాయకపోడు సేవా సంఘం ములుగు పేరుతో కె. లక్ష్మయ్య, ఆకుల మొగిలి, పేర్లతో కోర్టులో కేసు వేసినారని దానికి ఎవరు కూడా హాజరు కాకపోవడంతో కోర్టు కేసు కొట్టివేశారని ఆయన వివరించారు. 2010 సంవత్సరంలో జిపి/వరంగల్/180/2010 తేదీ 24.12.2010 నాడు గవర్నమెంట్ ప్లీడర్ వరంగల్ వారు గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులని లీగల్ ఒపీనియన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ముదిరాజులు కోర్టు చుట్టు తిరుగుతూనే ఈర్ల చేరాలు అండ్ దండబోయిన రఘుపతి పేర్ల మీద రిట్ పిటీషన్ 4122/2024 ప్రకారం 15.02.2024 నాడు జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులని తీర్పు ఇస్తూ ఉత్తర్వులను ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలంగాణ కు స్థానిక ములుగు జిల్లా కలెక్టర్‌కు స్థానిక ఆర్డీవోకు పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులుగా నియమిస్తూ కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని పులి దేవెందర్ డిమాండ్ చేశారు. ఇప్పటి నుండి జాకారంలో ముదిరాజులు ఐక్యతతో ఉండి మన హక్కుల కోసం పోరాటాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, ములుగు జిల్లా మెపా కన్వీనర్ అచ్చునూరి కిషన్, కృష్ణ, చిరంజీవి, ఈర్ల చేరాలు, దండబోయిన రఘుపతి, శామంతుల సమ్ములు, కొమురయ్య, అన్నెబోయిన రవీందర్, భద్రయ్య, మల్లయ్య, జనార్ధన్, ఒద్దుల ఐలయ్య, అనుప కొమురయ్య, వనం ఐలు కొంరు, రుద్రబోయిన రమేష్, ఈర్ల మొగిలి, వనం సునీత, కుక్కల కేత, వనం కవిత, వనం కుమార్, రుద్రవీణ లలిత, దండెబోయిన స్వరూప, కంచెం సాగర్, మంద శ్రీను, కుక్కల శంకర్, ఈర్ల శ్రీశైలం, పిట్టల వెంకన్న, పాండవుల యాదగిరి, పోలెబోయిన ఐలయ్య, అనుప సాంబయ్య, అనుప రమేష్, గ్రామసర్పంచ్ దాసరి రమేష్, మామిడిశెట్టి పెద్ద మల్లయ్యతో ముదిరాజు కులస్థులు, గ్రామ పెద్దలు, మెపా సభ్యులు పాల్గొన్నారు.






# పేద ప్రజలు అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### -మాజీ ఉపసర్పంచ్ గుండగాని మహేందర్‌గౌడ్

**నూతనకల్,3మార్చి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకం కింద 200యూనిట్ల లోపల వారికి, జీరో ఉచిత కరెంట్ బిల్లును ఆదివారం తూర్పుగూడెం గ్రామంలో అందించడం అభినందనీయమని మాజీ ఉపసర్పంచ్ గుండగాని మహేందర్‌గౌడ్ అన్నారు. లక్షల కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి అప్పులు చేసి కనీసం రెండు సంవత్సరాలు కూడా కాకపోయినప్పటికి, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం దారుణమని అన్నారు. కావాలని బీఆర్ఎస్ నాయకులు రైతులను ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యారేజ్ కట్టించిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దురుసుగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రానున్న రోజుల్లో గ్రామాల్లోని ప్రతి బీదవాడికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్, మల్లాచారి, ఎల్లయ్యగౌడ్, వెంకటమ్మ, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల జేఎల్ ఉద్యోగానికి ఎంపికైన హరికృష్ణ

**దేవకొండ మార్చి 3 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ఎరుకలి హరికృష్ణ ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాలల్లో ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం హరికృష్ణ 2017లో టీఎస్‌పిఎస్‌సీ నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగం సాధించి దేవరకొండలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. తన ఇద్దరు చెల్లెలు అయిన సామ్రాజ్యం 2008లో, వరలక్ష్మి 2012లో ఎస్‌జీటీ ఉద్యోగాలకు ఎంపికయి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి తన తల్లిదండ్రుల కష్టంతో సాధారణ జీవితం గడుపుతూ పట్టుదల కృషితో విజయం సాధించానని నాతో పాటు నా చెల్లెళ్లు కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని వరుస విజయాలలో వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తన భార్యకు కుటుంబ సభ్యులకు, మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయ వృత్తితో రాణించడంతో వారి గురువులు, మిత్రులు,

# అగ్ని ప్రమాధంలో ఇల్లు దగ్ధం

### పూర్తిగా కాలిపోయిన ఇల్లు

### 2లక్షల ఆస్థి నష్టం

**మంగపేట మార్చి3, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనిగకుంటలో ఆదివారం అగ్ని ప్రమాధం జరిగింది. ఈప్రమాధంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో సామాన్లు కాలిపోవడంతో కట్టుబట్టలతో వారి కుటుంబం రోడ్డున పడ్డట్లైంది. గత సంవత్సరం ఈగ్రామంలో 35ఇల్లు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ఇల్లు మొత్తం కాలి పోయిన తర్వాత ఏటూర్‌నాగారం నుండి ఫైరింజన్ వచ్చిందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

వివరాల్లోకి వెళ్ళితే శనిగకుంట గ్రామానికి చెందిన పెద్దల దేవేందర్ మధ్యాహ్నం ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో విధ్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో వేడి వస్తుందని గమనించిన దేవేందర్ బయటకు వచ్చి చూడటంతో ఇల్లు పైకప్పు నుండి పొగలు, మంటలు రావడంతో ఇంట్లో ఉన్న వాళ్ళు బయటకు పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న సామాన్లు, ధాన్యం, డబ్బులు, బట్టలు, అన్నీ కిలి బూడిదైనాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వారు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కల్ల ఎదుటే ఇల్లు కాలి బూడిదై పోవడంతో ఏమి చేయలేక నిత్సహాయంగా ఉన్నారు. దేవేందర్‌కి భార్యా రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏటూర్‌నాగారంలో ఫైరింజన్ ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఇల్లు మొత్తం కాలి బూడిదైన తర్వాత ఫైరింజన్ వచ్చిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

## -జిల్లా కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖలీల్

*గుండాల ప్రభాతవార్త:*

పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ అన్నారు. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కేంద్రాల వద్ద ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డాక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం కోసం పలు చోట్ల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి రోజు పోలియో చుక్కలు వేయడం జరిగిందని, మిగిలిన



వారికి సోమ, మంగళవారం రోజులలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత, రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విమలవెంకటేశ్వర్లుకే అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ...!

## -రేపో మాపో జారీ కానున్న ఉత్తర్వులు

*గుండాల, ప్రభాతవార్త :*

మాజీ ఎంపీపీ నూనముంతల విమలవెంకటేశ్వర్లుకే మోత్కూరు మార్కెట్ చైర్మన్ నియామకం వైపు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గుండాల మండల పరిషత్ అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన నూనముంతల విమలవెంకటేశ్వర్లు మోత్కూరు మార్కెట్ చైర్మన్ పదవి బీసీ మహిళలకు రిజర్వ్ కావడంతో మరో సారి అధిష్టానం అటువైపు దృష్టి సారించింది. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్న విమలవెంకటేశ్వర్లుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కార్యకర్తల్లో కొంత ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉంటే మార్కెట్ వైస్ చైర్మన్ పదవి అడ్డగూడూరు మండలానికి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్కెట్ కమిటీలో పాలకవర్గ సభ్యుల ఎంపికలో సామాజిక వర్గాల సమీకరణలో పరిశీలించి ఎంపిక చేసే ప్రక్రియను కసరత్తు చేసినట్లు తెలిసింది. ఎక్స్ అఫీషియా కోటాలో గత దశాబ్ధకాలంగా సింగిల్‌విండో చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డికి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గుండాల మండలం నుండి ఇద్దరు డైరెక్టర్‌లకు అవకాశం దక్కనుండడంతో మండలంలోని మరిపెడ గ్రామానికి చెందిన గూడెపు కుమార్‌తో పాటు రామారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈరసరపు భిక్షపతికి అవకాశం కల్పించడానికి పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. మోత్కూరు మండలానికి అధిక డైరెక్టర్ స్థానాలు కల్పించడంతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యులను తీసుకోనున్నట్లు సమాచారం. మరో రెండు, మూడు రోజులు గడిస్తే అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి 2020 -2026లో నియోజకవర్గ పునఃవిభజనలో జరిగే మార్పులపై దృష్టి సారించి అధిష్టానం ప్రత్యేక సారించినట్లు తెలుస్తుంది.

# నేడు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాపాలన సేవా కార్యక్రమం ఏర్పాటు

## -మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిర

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మోటకొండూర్ మండల అభివృద్ధి అధికారి ఇందిర తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదివరకు ప్రజాపాలన కార్యక్రమంలో చేసిన దరఖాస్తులో ఏమైనా తప్పులు ఉంటే మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునే విసులు బాటును కల్పిస్తున్నట్లు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అక్రమంగా నిల్వ చేసి, విక్రయిస్తున్న ఐస్ క్రీంను సీజ్ చేసిన ఎస్వోటీ పోలీసులు

*గుండాల, ప్రభాతవార్త :*

ఎలాంటి ట్రేడ్ లైసెన్సులు, ఆహార భద్రతా నియమాల లైసెన్సులు లేకుండా ఐస్ క్రీంను నిల్వ చేసి విక్రయిస్తున్న ముఠాను ఎస్వోటీ పోలీసులు గుర్తించి, నింధితులను అరెస్టు చేసిన సంఘటన ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్వోటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహాల్ ప్రాంతంలో హెల్దీ డైరీ టెక్ ఐస్ క్రీం పేరుత అక్రమంగా నిల్వ చేసి, విక్రయిస్తున్న ముఠాను విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్వోటీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా తయారు చేసే ఐస్ క్రీం ప్యాకేజీపై ఎలాంటి ట్రేడ్ లైసెన్సులకు, ఫుడ్ లైసెన్స్‌లకు సంబంధించిన సమాచారం లేకుండా, ఐస్ క్రీం తయారైన తేదీ, ఎంత కాలం లోపల దానిని ఉపయమోగించుకోవాలని తెలిపే లేబుల్స్ లేకుండా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇందుకు బాధ్యులైన భువనగిరికి చెందిన ఆశిష్ కుస్వా, నల్లగొండకు చెందిన నరేందర్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలంలో లభించిన హెల్దీ డైరీ టెక్ ఐస్ క్రీం పెద్ద సైజు 80 కోన్‌లను, చిన్న సైజ్ 180 కోన్‌లను, 240 చాకో బార్ ఐస్ క్రీంలను, 200 వెన్నీల ఐస్ క్రీంలను, అలాగే 5 కిలోల డ్రై ఐస్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆప్యాయంగా ఒకరినొకరు ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శంకర్, సుదర్శన్, విద్యార్థులు కర్రె చంద్రశేఖర్, ఇండ్ల మచ్చేందర్, గడసంతల భాస్కర్, ఎల్మారెడ్డి, మంత్రి బిక్షపతి, నరేందర్, భవాని, సునీత, ఉమామహేశ్వరి, తిరుపతమ్మ, ప్రకాష్, పాల నరేష్, భాస్కర్, దుర్గేష్, ప్రవీణ్, వెంకటేష్, శేఖర్, రవి గౌడ్, దుద్దూరు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గుండాల ప్రభాతవార్త:*

గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. దాదాపుగా వందమంది విద్యార్థులు హాజరై వారు చదువుకున్న పాఠశాల గదులు, ఆడుకున్న పాఠశాల ఆవరణ, ఆటపాటలు జ్ఞాపకం చేసుకొని వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొని ఒకరికి ఒకరు అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయ పులకరింపులతో యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్ రెడ్డి, గూడెల్లి వెంకన్న, చంద్రకళ, శ్రీపతి నరేందర్, గొడుగు బాలరాజు, దేవనబోయిన ఐలయ్య, రమేష్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తదితర రంగాలలో అభివృద్ధి చెంది వారి వారి స్థానాల్లో వారి వారి స్థానాలను సుస్థిరం చేసుకున్నారని, ప్రతి ఒక్కరు కూడా తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన గ్రామాన్ని, ఉపాధ్యాయులను, గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు జ్ఞాపికాలు అందజేసి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఎలుకట్టి శేఖర్, సిరిపురం పృధ్వీరాజ్, పాలడుగు అన్నపూర్ణ, అన్నెపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను పకడ్బందీగా అమలు చేయాలి

### -జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వంశీకృష్ణ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

పల్స్ పోలీయో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూర్ మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. మోటకొండూర్ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ.. మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని 26 బూత్‌ల ద్వారా 93.5 శాతంతో 1428 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. సోమ, మంగళవారాలలో ఇంటింటికి మిగిలిన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఫార్మాసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపీపీ భుక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామాలలోని గ్రామపంచాయతీ ఆవరణలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి మార్చి 3 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహస్వామి నిత్యకళ్యాణం అర్చకలు ఆదివారం శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు జరిగాయి. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించారు. అనంతరం స్వామివారి గరుడ వాహనసేవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అనువంశక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయకుమార్ అర్చకులు అద్దేపల్లి



లక్ష్మణాచార్యులు పద్మనాభచార్యులు లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయ చార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**హుజుర్‌నగర్ రూరల్ మార్చి 3 ప్రభాతవార్త**



పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హుజుర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు. ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమానిన హుజుర్‌నగర్ ప్రాంతీయ వైద్యశాలలో ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు పోలియోరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5సంవత్సరాలలోపు పిల్లలందరికి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, పద్మ, నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, సంతోషమ్మ, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**మఠంపల్లి మార్చి 3 ప్రభాతవార్త**

పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలని మండల వైద్యాధికారి సుధాకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా 5సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఎంపిపి ముడావత్ పార్వతితో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 4442 మంది 5సంవత్సరాలలోపు చిన్నారులు ఉండగా ఆదివారం 4200 మందికి పోలియో చుక్కలు వేయటం జరిగిందని,



మిగిలిన వారికి సోమవారం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్రబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో కేంద్రాలను పరిశీలించిన వైద్యాధికారి కళ్యాణ చక్రవర్తి

**హుజుర్‌నగర్ రూరల్ మార్చి 3 ప్రభాతవార్త**

హుజుర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరి, హుజుర్‌నగర్ పట్టణ పల్‌సపోలియో కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రత్యేక అధికారి, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మార్చి 3,4,5 తేదిలలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులు పూర్తిగా సహకరించి పిల్లలకు



పోలియో చుక్కలు వేయించి నవసమాజం ఏర్పాటులో పాలుపంచుకోవాలని కోరారు.

# ఆధునిక టెక్నాలజీపై చిన్నారులు పట్టు సాధించాలి

## అడిషనల్ ఎస్‌పి

**హుజుర్‌నగర్ రూరల్ మార్చి 3 ప్రభాతవార్త**

రోజురోజుకు పెరుగుతున్న సాంకేతకతను అందిపుచ్చుకోవటంలో నేటినుంచే విద్యార్థులు పట్టు సాధించడపై దృష్టి పెట్టాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం హుజుర్‌నగర్ పట్టణంలోని పెరెల్ ఇన్ఫినిటీ ఇంటర్‌నేషనల్ పాఠశాల మూడవ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, నైతిక విలువలతో పాటు దేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబేంచేలా ఉన్నత విలువలను అలవర్చుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ సంప్రదాయాలు, సంస్కృతుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాశ్, సిఇవో




చంద్రశేఖర్, హుజరనగర్ ఎస్ఐ ముత్తయ్య, ప్రిన్స్‌పాల్ మురగన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

**ఆలేరు, ప్రభాతవార్త:**

ఆలేరు నగర పురపాలక సంఘం 1వ వార్డులో వార్డు కౌన్సిలర్ చింతలపణ్ణి సునీత శ్రీనివాసరెడ్డి ఆదివారం పల్స్ పోలియో కేంద్రాన్ని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిండు ప్రాణానికి రెండు చుక్కలు అని, అంగవైకల్యం రాకుండా రక్షణ అన్నారు. ఈ కార్యక్రమంలో



ఏఎన్ఎం సత్యవతి, మాధవి, హేమ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆటోబైక్ ఢీ ,ఒకరికి తీవ్ర గాయాలు

**ఆత్మకూర్ ఎస్,3మార్చి,ప్రభాతవార్త:**

ఆటో బైక్ ఎదురెదురుగా ఢీకొని ఒకరికి గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన ఆటో సూర్యాపేట వైపు వెళుతుండగా, మేళ్లచెరువు మండలం కప్పలకుంట తండాకు చెందిన భూక్యా శ్రీను సూర్యాపేటనుండి ద్విచక్రవాహనంపై పెన్‌పహాడ్ వైపు వస్తున్న క్రమంలో అటోను ఢీకొని కిందపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఆర్డీవోకు ఘనంగా వీడ్కోలు

**హుజుర్‌నగర్ రూరల్ మార్చి 3 ప్రభాతవార్త**



హుజుర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వరరెడ్డి బదిలీపై నర్సాపూర్‌కు వెళ్తుండటంతో ఆదివారం మున్సిపాలిటి పాలకవర్గం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి మాట్లాడుతు గడిచిన 7నెలల్లో హుజుర్‌నగర్ ప్రజలకు ఉత్తమమైన సేవలందిస్తు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిఫల్ వైస్‌ఛైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి గాయత్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 5071 మంది పిల్లలకు పోలియో చుక్కలు - డాక్టర్ పుష్పలత

**హుజుర్‌నగర్ రూరల్ మార్చి 3 ప్రభాతవార్త**



హుజుర్‌నగర్ మండలంలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో 5071 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేయటం జరిగిందని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు మండల వ్యాప్తంగా 25పల్స్ పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి 100మంది సిబ్బందితో 5538 మంది 0-5 సంవత్సరాల చిన్నారుల లక్ష్యానికి గాను 5071మందికి పోలియో చుక్కలను వేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి రెండురోజుల పాటు ఇంటింటికి పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి లక్ష్యాన్ని పూర్తిచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఎచ్‌వో పద్మ, పిఎచ్ఎన్ నూర్జహాన్, ఎచ్ఇవో ప్రభాకర్, పద్మ, రామకృష్ణ, శ్రీనివాస్, ఉదయగిరి, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో నిండు జీవితం: ఎంపీపీ మణి

నూతనకల్,3మార్చి,(ప్రభాతవార్త

పల్స్ పోలియో రెండు చుక్కలు వేయించి పిల్లలకు నిండు జీవితాన్ని అందించాలని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్న పిల్లలకు వైద్య సిబ్బందితో కలిసి ఆమే పోలియో చుక్కలు వేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. 22 పోలింగ్ కేంద్రాలలో 95 మంది సిబ్బంది పని చేస్తున్నారు అని అన్నారు. మండలంలో మొత్తం 2113 చిన్నారులు ఉన్నారని అన్నారు. మొబైల్ టీం ఇంటింటికి తిరిగి పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. పిల్లలందరిని గుర్తించి 100 శాతం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శాంతినగర్‌లో ఎంపీడీవో శోభారాణి డి కొత్తపల్లిలో డిప్యూటీ తహసిల్దార్ షాహిన్ బేగం ఫనిగిరిలో ఎంపీవో శ్రీనివాస్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని



వేరువేరుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ హర్షవర్ధన్, వినోద, రామచంద్రయ్య యాదగిరి, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు గైర్హాజరవుతూ జీతం తీసుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు

## -కనిపించిన ఎంఈఓ పర్యవేక్షణ

నూతనకల్,3మార్చి,(ప్రభాతవార్త:

విధులకు గైర్హాజరుగుతూనే ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతి నెల జీతం తీసుకుంటున్న సంఘటన నాగారం మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని మామిడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తుపై అధికారుల ఆదేశాలు లేకుండానే తనకు బదులు ప్రైవేట్ వ్యక్తిని పెట్టి బయట కాలక్షేపం చేస్తూ సమయం కుదిరినప్పుడు వారానికి ఒక్కసారి వచ్చి అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు ఒకేసారి పెట్టి జీతం తీసుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు విధులకు గైరాజరవుతుండడంతో విద్యార్థులకు పాఠాలు వెనుకబడిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో గత కొన్ని నెలల నుండి ఇదే తంతు కొనసాగుతుండడంతో తల్లిదండ్రులు చేసేదేమీ లేక




పిల్లల్ని ఫణిగిరలోని మేరీ మదర్ పాఠశాలకు పంపుతున్నామని తెలిపారు. దీనికి తోడు మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రధానోపాధ్యాయుడిది ఆడింది ఆట, పాడింది పాటగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఏర్పాట్లు

గుండాల ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపల్ చైర్మన్‌గా సోమవారం ఎన్నుకోనున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారు. గత నెల మాజీ మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘా రెడ్డిపై స్వంత పార్టీ చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి తొలగించిన విషయం పాఠకులకు విధితమే. నూతన చైర్మన్‌గా గుర్రం కవిత కాంగ్రెస్ పార్టీ లాంచనంగా ఎన్నుకోనున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి చేపట్టడం లాంచనమే.

# చిన్నారుల నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు

మాద్గులపల్లి ప్రభాతవార్త:



రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండుప్రాణాలకు రక్షణ కల్పించి పోలియో మహమ్మారి నుంచి కాపాడుతాయని మాద్గులపల్లి ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు అన్నారు. ఆదివారం మండలంలోని కల్వలపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆమె ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# రూ.500లకే నేరుగా గ్యాస్ సిలిండర్ అందించండి

## -వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ

గుండాల ప్రభాతవార్త:



మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించే పథకాన్ని తెలంగాణ మహిళలు స్వాగతిస్తున్నారని, కానీ, మొత్తం డబ్బులు చెల్లిస్తే, 500పోను, మిగతా డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు అనే పద్ధతి సరియైనది కాదని, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ అన్నారు. మోత్కూర్ సుందరయ్య కాలనీలో మహిళలతో కలిసి ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు సైతం ఇదే పద్ధతి చెప్పి, గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ అంటూ, మహిళా లోకాన్ని మోసం చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మీ, తీగల సావిత్రి, అక్షంతల మల్లమ్మ, జిటింగి సత్తమ్మ, జాటింగి మమత తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

గుండాల ప్రభాతవార్త:



ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం సైదమ్మ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు

దేవరకొండ మార్చి 3 ప్రభాతవార్త:

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పోలియో నియంత్రణకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఐదు సంవత్సరాల పిల్లందరికి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు పోలియోతో ఇబ్బందులు పడుతున్నాయని భారతదేశం పోలియో రహిత దేశమే లక్ష్యంగా మారుతుందన్నారు. పోలియో చుక్కలే వేయించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇంకా రెండు రోజులు పోలియో చుక్కల కార్యక్రమం కొనసాగుతుందని పోలియో చుక్కలు వేయించని వారు ఖచ్చితంగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్



ఉషారాణి, సీహెచ్‌వో అన్నమ్మ, హెచ్ఈవో హవీల్ కుమార్, హెచ్ఎస్ రాణి, రవి, విజయ్, లక్ష్మన్, కరుణ, జాకీర్, లలిత, బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు దక్కనున్న పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంటు స్థానం..!

- రేసులో ముందున్న ఆసంపల్లి శ్రీనివాస్
- అధిష్టానం కనుసన్నల్లో ఉంటున్న ఆసంపల్లి

**మంథని - ప్రభాతవార్త**





రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ నియోజకవర్గమైన పెద్దపల్లి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాదిగ సామాజిక వర్గానికి కేటాయించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్, వరంగల్ స్థానాలను మాల సామాజిక వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో మూడోస్థానం పెద్దపల్లిని తప్పని సరిపరిస్థితుల్లో మాదిగ సామాజిక వర్గానికి కేటాయించే అవశ్యకత పార్టీ అధిష్టానానికి ఏర్పడింది. నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని మల్లు రవికి, వరంగల్ స్థానాన్ని అద్దంకి దయాకర్‌కు కేటాయించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి కేటాయిస్తూ ఆస్థానంలో వ్యాపారవేత్త, యువకుడు పెద్దపల్లి నియోజక వర్గంలోని పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని సింగరేణి కార్మికుని కుమారుడైన ఆసంపల్లి శ్రీనివాస్ కేటాయించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్‌కు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు ఏఐసిసి కార్యదర్శి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సంపూర్ణమద్దతు ఉండటంతో పాటు పలువురు రాజ్యసభ సభ్యులు సైతం శ్రీనివాస్ పేరును అధిష్టానం వద్ద ప్రతిపాదిస్తున్నట్లు తెలిస్తుంది. అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగల సామాజిక వర్గం ఓటర్లు దాదాపు 5లక్షల మంది ఉన్నారు మాదిగ సామా జిక వర్గం అందరు శ్రీనివాస్‌కు అనుకూలంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన టికెట్ ఆశించే చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటంతో పాటు గడ్డం వంశీకృష్ణ తండ్రి వివేక్, పెద్దనాన్న వినోద్ ఇద్దరు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ టికెట్‌పైన ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఒకే కుటుంబానికి మరో టికెట్ ఇవ్వటంలో వ్యతిరేకత ప్రజల్లో ప్రజల్లో వస్తుందని అదిష్టానం ఆలోచనలో పడినట్లు తెలుస్తుంది. వీరితో పాటు ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడ వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యుడే కావటంతో వంశీకి టికెట్ కేటాయిస్తే ఒకే కుటుంబానికి నాలుగు టికెట్లు ఇచ్చినట్లు అవుతుందని దీనితో ప్రజల్లో కూడ వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయని అధిష్టానం భావిస్తుంది. ఇదే జరుగుతే రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓటర్ల కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంటుందని భావిస్తున్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ స్థానికుడు కావటంతో పాటు సింగరేణి కార్మికుని కుమారుడు కావటంతో అతనికి సింగరేణి కార్మికులతో పాటు సింగరేణి ప్రాంతంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీనితో పాటు ఏఐసిసి కార్యదర్శి మంత్రి శ్రీధర్‌బాబు అండదండలు పుష్కలంగా ఉండటంతో పాటు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు కూడ ఆసంపల్లి శ్రీనివాస్‌కు మద్దతు పలుకుతున్నారు.

**మాదిగ సామాజిక వర్గం ఓట్లు పార్లమెంటు ఎన్నికల్లో కీలకం.!**

పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న 17 స్థానాల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు చాలా కీలకంగా మారనున్నాయి. తెలంగాణలోని మూడు రిజర్వు స్థానాల్లో మూడు మాల సామాజికవర్గానికి కేటాయిస్తే మాదిగ సామాజికవర్గం ఓట్లు ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉండటంతో పాటు నాగర్‌కర్నూల్, వరంగల్, పెద్దపల్లి పార్లమెంటు స్థానాల్లో మాలలకు టికెట్ కేయిస్తే ఒక వర్గానికి చెందిన ఓటర్లను కోల్పోవలసి వస్తుందని అధిష్టానం భావిస్తుంది. అందుచేత పెద్దపల్లి స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ పేరును పెద్దపల్లి స్థానం నుండి అధిష్టానం పరిశీలిస్తుంది. శ్రీనివాస్ కుటుంబ నేపథ్యంతో పాటు అతని ఆర్థిక అంశాలను కూడ పరిగణంలోకి తీసుకున్న తరువాతనే పార్టీ అధిష్టాన వర్గం శ్రీనివాస్‌పేరును ప్రధానంగా పరిశీలిస్తుంది. దీనిపైన త్వరలో అధిష్టానం నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి పెద్దపల్లి ఎంపి టికెట్ కేటాయించలేదని ప్రస్తుతం మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉనా న్నయని తెలుస్తుంది.

## ఆకట్టుకున్న జాతీయస్థాయి మహిళా కవిసమ్మేళం

**మంథని - ప్రభాతవార్త**




శ్రీపాదాల సాహితి వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయ సాహితీ ఆధ్వర్యంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి మహిళ కవిసమ్మేళం సాహితీ వేత్తలను, సాహితీ ప్రియు లను ఆకట్టుకుంది. కవులు రాయపురెడ్డి సత్యనారాయణ, మంజు న్యాయపతి, కొమురోజు మాధవి, సిహెచ్ రజిత, లహరిలు తమ కవిత్వాన్ని వినిపించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఉదయ సాహితి అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి వ్యవహరించగా ముఖ్యఅథితులుగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్‌లాల్ ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి పి. సరళరేఖ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వసంత, ఉదయసాహితి రాష్ట్ర అధ్యక్షుడు ధాన్యం లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పురిమల్ల సునంద, మేజర్ రేళ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులను కవయిత్రిలను అతిథులు సన్మానించారు.

## లింగన్నపేటలో ఘనంగా చలి బోనాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో చలి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాల అనంతరం ఆదివారం అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలోని అందరూ ఆయురారోగ్యాలు, పాడిపంటలతో కళకళలాడాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ముందుగా ఇక్కడ అమ్మవారికి చలి బోనాలు సమర్పించడం ఆనవాయితిగా కొనసాగుతున్నట్లు పలువురు భక్తులు ఈ సందర్భంగా తెలిపారు.

## జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న ఇనుముల

- మార్చి 3న హైదరాబాద్‌లో ప్రధానం

**మంథని - ప్రభాతవార్త**



జాతీయ సేవారత్న 2024 సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది, మాజీ జర్నలిస్టు, వికలాంగుల హక్కుల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధి ఇనుముల సతీష్‌కు అవార్డు సెలక్షన్ కమిటీ ఆదివారం అందించారు. చైర్మన్ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ అవార్డును మాజీ ఎంపి డాక్టర్ చెలిమెల సుగుణకుమారి అందించారు. బహుజన రైటర్స్ 7వ కాన్ఫరెన్సు సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డును వీరికి అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు మామిడాల సంతోష్‌రెడ్డి, కాంట్రాక్టర్ ముస్కుల లోకేందర్‌రెడ్డి తో పాటు మంథని ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా జాతీయ సేవారత్న అవార్డుకు తనకు అందించటం పట్ల ఇనుముల సతీష్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గంభీరావుపేటలో పల్స్ పోలియో విజయవంతం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమయింది. మండలంలోని పలు గ్రామాలలోని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 3879 టార్గెటుకు గాను 3762 చిన్నారులకు పోలియో చుక్కలు అందించినట్లు మండల వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌లు తెలిపారు. పలు గ్రామాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ స్థానానికి కేటాయింపు

**మంథని - ప్రభాతవార్త**



మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తిరిగి ప్రభుత్వం జనరల్‌స్థానానికి కేటాయించింది. గత ప్రభుత్వం కూడ మంథని మార్కెట్ కమిటీని జనరల్‌కు కేటాయించింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన స్థానాల్లో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ స్థానానికి దక్కింది. కాగా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్‌కు కేటాయించటంతో ఆశావహుల్లో వారి ప్రయత్నం వారు చేసుకుంటున్నారు. మార్కెట్ కమిటీ పదవి ప్రోటోకాల్ పోస్టు కావటంతో పాటు రెండు మండలాల పరిధిలో ఉండటంతో ఈ పదవిపైన పలువురు ఆసక్తి చూపుతున్నారు. చైర్మన్ పదవి జనరల్‌కు కేటాయించటంతో ఈ పదవిపైన జనరల్ కేటగిరికి చెందిన వారు ఇద్దరు, బిసి కేటగిరికి చెందిన వారు ఇద్దరు తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని అధిష్టానం ప్రకటించటంతో ఆశావహులు తమ ప్రయత్నాలు

## ప్రచార కమిటీ చైర్మన్‌ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ ఆదివారం కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. రాష్ట్రంలోని మాజీ సర్పంచ్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా మెనిఫెస్టోలో పొందుపర్చాలని కోరారు. మాజీ సర్పంచ్‌లకు సంబంధించిన పలు డిమాండ్లను ప్రచార కమిటీ చైర్మన్‌కు వివరించారు. మంచి అభ్యర్థులకు పార్లమెంట్ టిక్కెట్స్ కేటాయించాలని కోరారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను 90రోజుల్లోనే అమలు చేశాం

## రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ అర్బన్,మార్చి3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం క్రింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90రోజుల్లోనే అమలు చేస్తున్నామని వారు తెలిపారు. ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని,గృహజ్యోతి పథకం కింద 200రూపాయలలోపు బిల్లులు వచ్చిన అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లులు మాఫీ,500రూపాయలకు ఎల్పీజీ సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. ఆదివారం మంత్రి పట్టనంలోని మాన్యం చెల్క,హైదర్‌ఖాన్‌గూడా,రహమత్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడారు.వి.కోటమ్మ,షబానా,జహంగీర్ తదితర లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ గతంలో ఎంత విద్యుత్ బిల్లు వచ్చేదని,ఈసారి ఎంత వచ్చిందని అడగ్గా గతంలో రూ.738/-రూ.1000/-,రూ.268/-లు ఇలా బిల్లులు వచ్చేవని ఇపుడు జీరో బిల్లు వచ్చిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద జిల్లాలో లక్ష82వేల మంది లబ్ధిపొందుతున్నారని తెలిపారు.200రూపాయల లోపు విద్యుత్‌బిల్లులు వచ్చే అర్హులైన గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న వారందరు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని మహిళలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు.10రోజుల తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని



కూడా చేపడుతున్నామని ముఖ్యంగా సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5లక్షల రూపాయలు ఇస్తామని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని చూపించి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో మామిళ్లగూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.3నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు కొత్తభవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని,500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని వెల్లడించారు. వేల కోట్లు రూపాయల బకాయిలు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు ఇస్తున్నామని మంత్రి అన్నారు. అనంతరం నల్గొండలోని ఆర్యసమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్యసమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నల్గొండ ఆర్డీవో రవి, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, డిఈ వెంకటేశ్వర్లు,ఏడి సత్యనారాయణ,ఏఈ రమ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు,ఇతరప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యులకు సమావేశ గది కావాలని కోరగా ఆస్పత్రి ఆవరణలో భూమి పరిశీలించి నిర్మాణం చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఒక నెల జీతంలో నుండి ఆస్పత్రిలో వాటర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డ నుండి ఐదు ఏళ్ల వరకు ఈ పోలియో చుక్కలు వేయడం వల్ల శరీర, దారుడ్యం పెరుగుతుందని, ఈ పోలియో చుక్కలు పోలియో వ్యాధిని నివారిస్తుందన్నారు. పోలియో మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు అంగవైకల్యానికి గురికావడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీల ద్వారా తల్లి, బిడ్డలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న విద్యుత్ సమస్యను కూడా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.

# పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ అర్బన్, మార్చి3, ప్రభాతవార్త:**ఐదు సంవత్సరాల పిల్లలు పోలియో వ్యాది భారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ పోలియో వ్యాది భారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్‌పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఇందుకుగాను 981పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరుశాతం 5 సంవత్సరాలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు,రైల్వేస్టేషన్లు, బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు.అంతకు ముందు ప్రభుత్వజనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరిటెండెంట్ డాక్టర్ నిత్యానంద, ఎంసిహెచ్‌పిఓ డాక్టర్ అరుందతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే



**గుండాల ప్రభాతవార్త:** జాతీయ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో అడ్డగూడూరు గ్రామపంచాయతీలో ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో సెంటర్‌ను ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఆయన చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత దేశమే అందరి లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, బాలెంల విద్యాసాగర్, మరిశెట్టి మల్లేష్, గూడేపు నాగరాజు, బైరెడ్డి సందీప్ రెడ్డి, వైద్య సిబ్బంది, అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



**గుండాల ప్రభాతవార్త:** పల్స్ పోలియో కార్యక్రమంలో రెండు పోలియో చుక్కలు వేయించి పిల్లల బంగారు భవిష్యత్తు కాపాడాలని భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నుండి ప్రారంభమైన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం 2012లోనే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందిందని, అయినా మన పక్క దేశాల్లో పోలియో వ్యాధి సంబంధించిన వైరస్ ఉన్నందున మన దేశం ముందు జాగ్రత్త చర్యలు భాగంగా మాస్ పోలియో చుక్కల కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమ విజయవంతంతోనే మన పిల్లల ఆరోగ్య భవిష్యత్తు ఆధారపడి ఉందని, అందువలన ప్రజలు స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి 0-5 సంవత్సరాల తమ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. జిల్లాలో 63,405 మంది 0-5 సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆదివారం ఎవరైనా పల్స్ పోలియో చుక్కలు వేయబడని చిన్నారులకు తిరిగి 4, 5వ తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని, 0-5 సంవత్సరాల వయసు గల తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని, పోలియో నివారణకు కృషి చేయాలని కోరారు. ఎవరైనా దుష్ప్రభావాలకు జరిగినట్లయితే సంబంధిత వైద్యాధికారికి వెంటనే తెలియపరచి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది అందరి వద్ద వైద్యాధికారులు, జిల్లా వైద్యాధికారి ఫోన్ నెంబర్లు ఉంచుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణచారి మాట్లాడుతూ.. వ్యాక్సిన్ తగినంత టెంపరేచర్‌లో ఉండేటట్లు కోల్డ్ చైన్ సిస్టం పాటించేలా సంబంధిత సూపర్వైజర్లు చుక్కల కేంద్రాలను సందర్శించి మానిటరింగ్ చేయాలన్నారు. అలాగే ఇటుక బట్టి, నూతన భవనాల నిర్మాణం దగ్గర ఉన్న పిల్లలకి కూడా వ్యాక్సిన్ వేయాలన్నారు. రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చుక్కల కేంద్రాలలోని స్వచ్ఛంద కార్యకర్తల ద్వారా ప్రయాణించే 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. సాయంత్రం వరకు 100 శాతం లబ్ధిదారులకు చుక్కలు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమం



ముగిసేవరకు 60868(96 శాతం) 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగిందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ డాక్టర్ చిన్నా నాయక్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు సాయిరాం, కైరంకొండ వెంకటేష్, లక్ష్మి సతీష్ యాదవ్, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.